నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శనివారం | 06 జనవరి 2024 | www.navatelangana.com

నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు

నవతెలంగాణ-సదాశివపేట



నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సీఐ నవీన్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు సదాశివపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలపై శుక్రవారం ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. మోటార్ వాహనాల నిబంధనను ఉల్లగించి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించినట్టు సీఐ తెలిపారు. పట్టుబడిన వాహనదారులకు.. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను గురించి వివరించి కౌన్సిలింగ్ ఇచ్చారు. సరిగా అమర్చుకున్న తర్వాత తిరిగి వాహనాలను అప్పగిస్తామని సీఐ తెలిపారు.

ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-కోహిర్



మండల పరిధిలోని బడంపేట గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలనలో జెడ్పీటీసీ జి.రాందాస్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుశీలమ్మ, మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ విజయ్ కుమార్, నాయకులు దయానంద్ పాటిల్,సుధాకర్, సంజీవ్, ఎల్లప్ప, శాంతకుమారి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవులపై ఆశలు



గత ప్రభుత్వంలో నియమించబడిన నామినేటెడ్ పదవులన్నీ ఊస్ట్ అవుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెనువెంటనే అనూహ్య నిర్ణయాలు తీసుకుంటుంది. అందులో భాగంగా ఆయా కార్పొరేషన్లు, విభాగాలకు నియమించబడిన నామినేటెడ్ పదవుల్ని రద్దు చేస్తూ వస్తుంది. బీఆర్ఎస్ నాయకుల నామినేటెడ్ పదవు లన్నీ రద్దు అవుతుండటంతో కాంగ్రెస్ నేతల్లో ఆశలు పెరుగు తున్నాయి. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఏదో ఒక పదవి దక్కించుకోవాలని అనేక మంది ఆశావ హులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన పలువురు కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రొటోకాల్ సమస్య ఎదురవుతుంది. ఏడు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలున్నందున ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ నాయకుల ద్వారా పరిపాలనా వ్యవహారాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల్ని నడిపించే ప్రయత్నం చేస్తున్నారు. అందు కోసం ఆయా నియోజకవర్గాల్లో ముఖ్యమైన నాయకులకు ప్రొటోకాల్ సమస్య తలెత్తకుండా ముందస్తుగా వాళ్లకు ఎమ్మెల్సీ లేదంటే రాష్ట్ర స్థాయి కార్పొరేషన్, జిల్లా స్థాయిలో ఏదో ఒక నామినేటెడ్ పదవుల్ని కట్టబెట్టి ప్రభుత్వ కార్యక్రమాల్ని ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ అధిష్టానం ఆలోచిస్తుంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

- ఓడిన వాళ్లకు ప్రొటోకాల్ సమస్య
- నామినేటెడ్, ఎమ్మెల్సీ పదవులపై ఆశలు
- ఏడు చోట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ప్రత్యామ్నాయంగా పదవులు
- ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 కార్పొరేషన్ చైర్మెన్ పదవులు రద్దు
- మూడు జిల్లాల్లో గ్రంథాలయ, మార్కెట్ కమిటిలూ..
- సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదర్ అనుచరుల ప్రయత్నాలు

ఉమ్మడి మెదకలో 10 కార్పొరేషన్ చైర్మెన్ పదవులు..

ఉమ్మడి మెదక్ జిల్లాలో గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ నాయకులకు 10కి పైగా రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మెన్ పదవులిచ్చారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రాతినిథ్యం వహిస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ఎంపీ, ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం లభించని నాయకులకు కార్పొరేషన్ పదవుల్ని అప్పజెప్పారు. ప్రభుత్వం మారినందున ఆ పదవులన్నీ రద్దవుతూ వస్తున్నాయి. చాలా మంది రాజీనామా చేయగా కొందరు రద్దయ్యే వరకు చూద్దామన్నట్టుగా ఉన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మెన్, డైరెక్టర్ పదవుల్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. దాంతో మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట మూడు జిల్లాలోనూ ముగ్గురు చైర్మెన్లు, పదుల సంఖ్యలో డైరెక్టర్లు పదవుల్ని కోల్పోయారు. అదే విధంగా సంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్‌గా ఉన్న చింత ప్రభాకర్ సంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి నందున ఆయన పదవి రద్దయ్యింది. జహీరాబాద్ నుంచి ఎర్రోళ్ల శ్రీనివాస్ రాష్ట్ర మెడికల్ సర్వీసెస్, మౌళిక సదపా యాల అభివృద్ధి సంస్థ చైర్మెన్‌గా, నరోత్తం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌గా ఉన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్ కొడు కు తన్వీర్, తెలంగాణ ఉద్యమకారులు బిక్షపతికి సైతం ఎన్నికల ముందు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మెన్ పదవు లిచ్చారు. పటాన్‌చెరు నుంచి మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి సైతం ఎన్నికలకు ముందే రాష్ట్ర ప్రణాళికా సంస్థ చైర్మెన్‌గా నియమించారు. నర్సాపూర్ ఎమ్మెల్యేగా గెలిచిన సునీతా లక్ష్మారెడ్డి సైతం అంతకు ముందు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మెన్‌గా ఉన్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి వంటేరు ప్రతాప్‌రెడ్డి రెండు సార్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్‌గా నియమించబడ్డారు. వీరితో పాటు సీడీసీ చైర్మెన్‌గా కాసర్ల బుచ్చిరెడ్డి ఉన్నారు. నామినేటెడ్ పదవులన్నీ రద్దు కావడంతో బీఆర్ఎస్‌లో పదవుల దుకాణం ఖాళీ అయ్యింది.

పదవులపై ఆశావహుల ఆశలు..

కాంగ్రెస్ ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ మొదలవ్వకముందే పదవులపై అనేక మంది ఆశావహులు ఆశలు పెట్టుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ అనుచరులు నామినేటెడ్ పదవుల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు క్షేత్ర స్థాయిలో అమలు చేసే సమయంలో ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల ద్వారానే జరగాల్సి ఉంటుంది. అయితే ఉమ్మడి మెదక్ జిల్లాలో పది అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను కేవలం మూడు చోట్ల మాత్రమే కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారు. అందులో అందోల్ నుంచి దామోదర రాజనర్సింహ మంత్రిగా ఉన్నారు. ఏడు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలున్నారు. వీరంతా కూడా ప్రొటోకాల్ ప్రకారం ప్రభుత్వ పరమైన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. దాంతో కాంగ్రెస్ నుంచి ఓడిపోయిన నాయకులకు ప్రాధాన్యత దక్కదు. ఎన్నికల్లో ఓడిపోయిన వాళ్లను ప్రభుత్వ పరమైన కార్యక్రమాల్లో భాగస్వాముల్ని చేయడం వల్ల ప్రొటోకాల్ సమస్య తలెత్తనుంది. ఐదేండ్ల పాటు విపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కాదని కాంగ్రెస్ నాయకుల్ని ముందు పెట్టి ప్రభుత్వ పరమైన కార్యక్రమాల్ని అధికారులకు చెప్పి చేయించడం కష్టమవుతుంది. అందుకే ఓడిపోయిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ లేదంటే రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మెన్ పదవుల్ని ఆశిస్తున్నారు. ముఖ్యంగా సంగారెడ్డి నియోజకవర్గంలో జగ్గారెడ్డి ఓడిపోయారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. దాంతో జగ్గారెడ్డి తన సతీమణి నిర్మలారెడ్డికి ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రాధాన్యత కోసం అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు అధికారులు కూడా ఆమెను ప్రభుత్వ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా భాగస్వామ్యం చేస్తున్నారు. దాంతో నిర్మలారెడ్డికి ఏదైన నామినేటెడ్ పదవి కావాలి. అలాగే జగ్గారెడ్డి సైతం ఎమ్మెల్సీ పదవి తీసుకుని మంత్రి పదవి పొందాలని చూస్తున్నారు. పటాన్‌చెరులో కాట శ్రీనివాస్ గౌడ్ కూడా అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అక్కడ కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేతో తలనొప్పులు తప్పవంటున్నారు. అందుకే మంత్రి దామోదర రాజనర్సింహ అనుచరుడుగా ఉన్న కాట శ్రీనివాస్ కూడా నామినేటెడ్ లేదంటే ఎమ్మెల్సీ పదవి ఆశిస్తున్నారు. నర్సాపూర్‌లో ఓడిపోయిన ఆవుల రాజిరెడ్డి, జహీరాబాద్‌లో ఓడిపోయిన చంద్రశేఖర్, గజ్వేల్‌లో ఓడిపోయిన తూంకుంట నర్సారెడ్డి, దుబ్బాకలో ఓడిపోయిన చెరుకు శ్రీనివాసరెడ్డి, సిద్దిపేటలో ఓడిపోయిన హరికృష్ణ.. నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. వీళ్లతో పాటు ఎమ్మెల్యే టికెట్ ఆశించి టికెట్ రాకపోయినా పార్టీ కోసం పనిచేసిన నాయకులు పలువురు కూడా పదవుల్ని ఆశిస్తూ రాష్ట్ర నాయకుల ద్వారా పైరవీలు చేస్తున్నారు. గ్రంథాలయ చైర్మెన్ పదవుల కోసం కూడా ప్రయత్నిస్తున్నారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి అనుచరుడైన మాజీ గ్రంథాలయ చైర్మెన్‌తో పాటు అనంతకిషన్ కూడా ఆశలు పెట్టుకున్నారు. క్షేత్ర స్థాయిలోనూ మార్కెట్ కమిటీ, సీడీసీ చైర్మెన్ పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి తీగ, ఆయిల్ చోరీ

నవతెలంగాణ-వట్‌పల్లి



మండలంలోని గొర్రెకల్ గ్రామంలో వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగితీగ, ఆయిల్‌ను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గొర్రెకల్ శివారులోని ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలోని రైతులు శుక్రవారం.. పంట పొలానికి నీరు పెట్టడానికి ప్రయత్నించగా బోర్ మోటార్లు నడవలేదు. దాంతో ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి పరిశీలించగా.. ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగితీగతోపాటు ఆయిల్‌ను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ట్రాన్స్‌ఫార్మర్ ప్రధాన 11కెవి నుంచి సరఫరా అవుతున్న కరెంటును జంపర్లు కొట్టి ఆఫ్ చేసి.. గద్దె మీద నుంచి ట్రాన్స్‌ఫార్మర్‌ను ది ట్రాన్స్కో అధికారులకు అందజేశారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు ఒక కిలోమీటర్, అలాగే మిషన్ భగీరథ సంపునకు పది గజాల దూరంలో వట్‌పల్లి నుంచి జోగిపేటకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఈ ఘటన జరగడం గమనార్హం.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధి 'నవతెలంగాణ'

నవతెలంగాణ-మునిపల్లి



ప్రజలకు ప్రభుత్వానికి వారధి నవతెలంగాణ దినపత్రిక అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్ లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని తాటిపల్లి గ్రామంలో నవతెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. నిష్పక్షపాతంగా స్వార్థ ప్రయోజనాలు లేకుండా ప్రజల గోడును ప్రభుత్వానికి తెలియపరుస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 18,19,24 వార్డుల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీల అమలులో భాగంగా వివిధ సంక్షేమ పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్టు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కమి షనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు యూసుఫ్, 19వ వార్డ్ కౌన్సిలర్ సదువు మల్లేష్,24వ వార్డ్ కౌన్సిలర్ పద్మావతి, కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యునుస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, దాస్ యాదవ్, కొల్లూరు యాదగిరి, జనార్దన్ రెడ్డి, మల్లేష్, భాస్కర్‌రెడ్డి,లక్ష్మీకాంత్, శ్రీనివాస,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులపై చర్యలు తీసుకుంటాం

నవతెలంగాణ-పుల్కల్



పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. రాత్రి పగలు తేడా లేకుండా గ్రామాల్లో విచ్చలవిడిగా అధిక ధరలకు మద్యం విక్రయించి సామాన్య ప్రజల జేబులను చిల్లులు వేస్తున్నారని మండిపడ్డారు. పేద ప్రజలు పొద్దంతా కష్టపడి పనిచేసి సంపాదించిన డబ్బులను మద్యానికే ఖర్చు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా బెల్టు షాపు యజమానులు తమ వ్యాపారాన్ని మానుకొని ఇతర వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. లేని యెడల బెల్టు షాపులపై తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు



నవతెలంగాణ-మునిపల్లి

రజక, నాయీ బ్రాహ్మణలకు 250 యూనిట్స్ ఉచిత విద్యుత్ పథకం కొనసాగుతుందని ప్రకటించిన బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పలువురు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశన్న, సోషల్ మీడియా రేవల్లి నరేష్‌చ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు ప్రశాంత్ రజక రాష్ట్ర ప్రభుత్వాన్నికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆరు గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఝరాసంగం

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న అభయ హస్తం 6 గ్యారంటీల పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్, ఎంపీటీసీ సంగీ త-గుండప్ప, పంచాయతీ కార్యదర్శి ధన్‌రాజ్‌లు ఓ ప్రకటనలో తెలి పారు. నేటి(శనివారం) ఉదయం ఎనిమిది గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఇప్పటికే దరఖాస్తు ఫారాలను అంగన్వాడి టీచర్ల ద్వారా పంపిణీ చేయడం జరిగిందని, వాటిని పూర్తిస్థాయిలో నింపి.. దరఖా స్తుదారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్ ఫోటో సైజు ఫోటో అతికించి సంబంధిత కౌంటర్లో అధికారులకు అందజేయాలన్నారు. రేషన్‌కార్డు లేని దరఖాస్తుదారులు.. కొత్త కార్డు గురించి తెల్ల కాగితంపై దరఖాస్తు రాసి జత చేయాలని వివరించారు. గ్రామ ప్రజలుఅధికారులకు సహకరించిసంయమనంతో దరఖాస్తులను సమర్పించాలన్నారు.

నామకరణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ యువనేత



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మనూరు మండలం నదిగడ్డ హుక్రన గ్రామానికి చెందిన నరసింహారెడ్డి కుమారుడి నామకరణ మహోత్సవంలో కాంగ్రెస్ యువ నాయనేత సాగర్ శేట్కర్ పాల్గొని.. చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుర్నాథ్ పాటిల్ మాజీ ఎంపీటీసీ, సాగర్ బీసీ సెల్ అధ్యక్షులు, సాయిలు పటేల్, గుప్తే రమేష్, శివకుమార్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిషాపనకు రూ.2లక్షల విరాళం

నవతెలంగాణ-మునిపల్లి



మండల కేంద్రమైన మునిపల్లిలో చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకుగాను స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు విజయ సుధాకర్ రెడ్డి రెండు లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవాన్ని శివాజీ.. తన తల్లిదండ్రుల వద్దనే నేర్చుకున్నాడన్నారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడం, తను చేస్తున్న పని పట్ల అంకితభావం వల్లే ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక శివాజీ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బుసారెడ్డిపల్లిలో ప్రజాపాలన



నవతెలంగాణ మునిపల్లి

మండల పరిధిలోని బుసారెడ్డిపల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయా శాఖల అధికారులతో కలిసి సర్పంచ్ స్వప్న శశికుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల అందజేసిన దరఖాస్తు ఫారాలను స్వీకరించి రసీదులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో శివకుమార్, ఎంఈఓ దశరథ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అంగద్ కుమార్, ఎంపీటీసీ శికుమార్, కార్యదర్శి సుమలత తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన మా భూములను విడిపించాలి

ప్రజాపాలనలో ఎమ్మెల్యే సునీతారెడ్డిని నిలదీసిన కొంతాన్‌పల్లి భూ బాధితులు



నవతెలంగాణ-నర్సాపూర్

తమ వ్యవసాయ భూములను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారని, తమ భూములను తమకు చెందేల చూడాలని ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునితారెడ్డిని నిలదీశారు. మెదక్ జిల్లా శివంపేట మండల పరిధిలోని కొంతాన్‌పల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాప్రాలన కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ క్రమంలో గ్రామానికి చెందిన భూ బాధితులు కొందరు ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్యే ప్రసంగాన్ని అడ్డుకున్నారు. ఎన్నో ఏండ్లుగా సాగు చేసు కుంటున్న తమ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారని వాపోయారు. తమ భూములు తమకు చెందేలా చూడాలని పదేండ్లుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా.. అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాదారులకు స్థానిక తాసిల్దార్ సహకరిస్తున్నారని ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చిన తహసీల్దార్‌ను సైతం నిలదీశారు. దాంతో భూ బాధితుల మధ్య, అధికారుల మధ్య, నాయకుల మధ్య వాగ్వివాదం జరిగింది.ఈ క్రమంలోఎమ్మెల్యే కలుగజేసుకొని వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అయితే పదేండ్లుగా పరి ష్కారం కానీ తమ సమస్యను.. ఇప్పుడొచ్చిన మీరు ఎలా పరిష్కరిస్తావో చెప్పాలని సురుతారెడ్డిని చుట్టూ ముట్టి నిలదీశారు. దాంతో వారిని సముదాయించి అక్కడ నుంచి ఎమ్మెల్యే వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ వెంకటరామిరెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్ భూ బాధితులు, నాయకులు, అధికారులు ఉన్నారు.

నవతెలంగాణ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని 17వ వార్డులో కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో నవతెలంగాణ నూతన సంవత్సర-2024 క్యాలెండర్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పత్రికలు ప్రభుత్వానికి దోహదపడేలా ఉండాలని, ప్రజల సమస్యలను పత్రికల ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి వాటి పరిష్కారానికి మార్గాలు చూపే విధంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, ట్రైబల్ వెల్ఫేర్ అఫీసర్ సిరంగి, ఆర్‌డీవో పాండు, డీఎస్పీ రమేష్, కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు ఆకుల చిట్టిబాబు, హరికృష్ణ గౌడ్, ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎస్. కృష్ణారెడ్డి, కో అప్షన్ సభ్యుడు అల్లె శ్రీకాంత్, మాజీ సర్పంచ్‌లు రాజశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శంకర్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

నవతెలంగాణ-జోగిపేట



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో జోగిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బ్రష్టు పట్టించిందన్నారు. గత ఆరేండ్లుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్స్ మొత్తం రూ.7,792 కోటలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్స్ పెంచాలన్నారు. సంక్షేమ వసతి గృహా విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు.స్కాలర్షిప్‌తో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ చదువుతున్న విద్యార్థులకు ఫీజు ప్రభుత్వమే చెల్లిం చాలనా న్నరు. విద్యా రంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్, నల్లవల్లి రమేష్, జిల్లా కార్యదర్శి వర్గం సతీష్, రాజేష్, వాణి నాయకులు స్వప్న, శోభ, మహేశ్వరి, టౌన్ అధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు చిన్న, వికాస్, గోపాల్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి మిస్సింగ్.. గుర్తు తెలియని వ్యక్తిగా ఆసుపత్రిలో చికిత్స

- పరిస్థితి విషమించి మృతి
- పోలీసుల నిర్లక్ష్యం వల్లే మృతి చెందాడు : కుటుంబ సభ్యులు ఆరోపణ

నవతెలంగాణ-పటాన్‌చెరు



మిస్సింగ్ అయిన వ్యక్తి.. గుర్తుతెలియని వ్యక్తిగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మల్లారెడ్డి కాలనీకి చెందిన నాగేశ్వరరావు (46) ఇసుక వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా డిసెంబర్ 21న ఇంటినుంచి బయటికి వెళ్లి.. తిరిగి రాకపోలేదు. దాంతో అతని భార్య పద్మ ఫిర్యాదుతో అమీన్పూర్ పోలీస్ స్టేషన్‌లో డిసెంబర్ 22న అదృశ్యం కేసు నమోదైంది. కాగా మరోపక్క డిసెంబర్ 23న మధ్యాహ్నం పటాన్‌చెరు పట్టణంలోని సాకి చెరువు వద్ద ఓ వ్యక్తి పడి ఉన్నాడని డయల్ 100కు స మాచారం రావడంతో.. పటాన్‌చెరు పోలీసులు తీవ్ర గాయాలతో ఉన్న అతడిని పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడు ఈనెల 2న మృతి చెందాడు. ఆలస్యంగా శుక్రవారం(ఈనెల 5న) రోజున విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు.. ఆస్పత్రికి వచ్చి మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. మృతుని కూతురు మాట్లాడుతూ.. అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో డిసెంబర్ 22న ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేశారని.. తమకు లారీ డ్రైవర్ పై అనుమానం ఉందని చెప్పినా పోలీసులు ఎలాంటి దర్యాప్తు చేపట్టకుండా ఏవేవో కారణాలు చెప్పారన్నారు. గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు కనీసం పోలీసులు సమాచారమిచ్చినా.. తన తండ్రిని బతికించుకునేవాళ్లమని వాపోయింది. పోలీసుల నిర్లక్ష్యం వల్లనే తమ కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయామని ఆవేదన చెందారు. ప్రాసెస్ పేరుతో అమీన్‌పూర్ పోలీసులు కాలయాపన చేశారని మండిపడ్డారు. అదృశ్యం కేసును హత్య కేసుగా అమీన్పూర్ పోలీసులు మార్చారన్నారు. కాగా ఆసుపత్రిలోని మార్చురీలో మృతదేహాన్ని క్లూస్‌టీం పరిశీలించింది.

ఉరేసుకొని గృహిణి బలవన్మరణం

- అత్తింటి వేధింపులతోనే ఆత్మహత్య : పుట్టింటి వారి ఆరోపణ
- భర్త, అత్త, మామ,ఆడపడుచుపై కేసు
- బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఓ గృహిణి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. అయితే అత్తింటి వేధింపులతోనే ఈ దారుణం జరిగిందని మృతురాలి పుట్టింటి వాళ్లు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన మండలంలోని బానూర్ బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మందమర్రి మంచిర్యాలకు చెందిన తిరుపతికి.. శ్రీరాంపూర్, మంచిర్యాలకు చెందిన లావణ్య(22)తో 2018లో వివాహమైంది. వివాహ సమయంలో రూ.8 లక్షల విలువ గల డబ్బులు, వస్తువులను కట్నంగా ఇచ్చారు. దంపతలిద్దరూ కొంతకాలం క్రితం మండలంలోని కర్దనూర్ గ్రామానికి వచ్చి నివసిస్తున్నారు. గ్రామ శివారులో గల ఐషర్ పరిశ్రమలో తిరుపతి వర్కర్‌గా పని చేస్తున్నాడు. కొన్ని రోజులు వారి దాంపత్యం బాగానే ఉన్నప్పటికీ.. అనంతరం అదనపు వరకట్నం కోసం భర్తతో పాటు అత్త, మామ ఆడపడుచ తరచూ లావణ్యను వేధించేవారు. పెద్దల సమక్షంలో సర్ది చెప్పినప్పటికీ వేధింపులు ఆగలేకపోయాయి. దాంతో తీవ్ర మనస్తాపానికి చెందిన ఆమె.. ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఇంటి యజమాని సమాచారంతో బీడీఎల్ సీఐ రవీందర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని పూర్వపరాలను పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా అత్తింటి వేధింపులతోనే లావణ్య ఆత్మహత్య చేసుకుందని పుట్టింటి వారు బోరున విలపించారు. మృతురాలి మామ శంకరయ్య, అత్త లక్ష్మి, ఇద్దరు ఆడపడుచులపై వతండ్రి బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బిడిఎల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లి బృందంపై కారుతో దాడి..

- యువతి మృతి.. ఐదుగురికి తీవ్ర గాయాలు
- భూతగాదాలతోనే ఘాతుకం!

నవతెలంగాణ-చేగుంట





రమ్య(ఫైల్)

పెళ్లి జరిగిందన్న ఆనందాన్ని ఆవిరి చేస్తూ పెళ్లి బృందంపై కారుతో విచక్షణారహితంగా దాడి చేసిన ఘటన చేగుంట మండల పరిధిలోని రెడ్డిపల్లి వడ్డెర కాలనీలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఐదుగురు ఓ యువతీ మృతి చెందగా.. ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే..

మండల పరిధిలోని రెడ్డిపల్లి వడ్డెర కాలనీకి చెందిన ఉప్పు వెంకటి తన కుమార్తె సువర్ణ వివాహాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళ పెళ్లి పెళ్లిక వాతురు సువర్ణను అత్తారింటికి సాగనంపి.. తిరిగి వస్తున్న క్రమంలో అదే కాలనీకి చెందిన ఉప్పు నరేందర్ తన కారుతో పెళ్లి బృందం పై దాడి చేశాడు. ఒక్కసారిగా పెళ్లి బృందంపై కారుతో ముందుకు వెనక్కు వెళ్లాడు. దాంతో ఈ ప్రమా దంలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలిస్తుండగా.. మార్గ మధ్యలోనే ఉప్పు రమ్య(20) అనే యువతీ మృతి చెందగా.. దుర్గయ్య పరిస్థితి విషమంగా ఉన్నది. చేగుంట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

ఉప్పు వెంకటికి, నిందితుడు నరేందర్‌కు గతంలో భూ తగాదాలు ఉన్నాయని.. ఈ క్రమంలోనే ఈ దారుణానికి పాల్పడినట్టు బాధితుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా.. నిందితుడి నరేందర్ తన తార్ కారును దాడి అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పార్క్‌చేసి పరార్ అయ్యాడని.. ఇదంతా పోలీసుల ప్రమేయం లేకుండా ఎలా జరుగుతుందని ఆరోపిస్తున్నారు.

ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలు

నవతెలంగాణ-జిన్నారం



జిన్నారం మండల పరిధిలోని గడ్డ పోతారం, చెట్ల పోతారం, అల్లినగర్, లక్ష్మీపతి గూడెం గ్రామాల్లో అయోధ్య రామ జన్మభూమి క్షేత్ర పూజిత అక్షింతల వితరణ కార్యక్రమాలను శుక్రవారం స్థానికులు, రామభక్త బృందం ఘనంగా చేపట్టారు. స్థానిక ఆలయాల్లో పూజలు నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను పంపిణీ చేశారు.

అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్



అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. అమీన్‌పూర్ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఏ.జ్యోతి అధ్యక్షతన శుక్రవారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాల్టీ పరిధిలోని మౌలిక సదుపాయాల నిర్వహణకు, రోడ్డు, శానిటేషన్, హరితహారం పనుల ప్రతిపాదనలతో రూ.2.98 కోట్ల పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వాంర్డుల్లోని రోడ్లు, యూజీడీ, నీటి సరఫరా పైపులైన్ పనులకు సంబంధించి పెండింగ్ సమస్యలను కౌన్సిల్ సభ్యులు సభ దృష్టికి తీసుకొ చ్చారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామని చైర్మెన్ తుమ్మల తెలిపారు. ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని కౌన్సిల్ సభ్యులను కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ నందారం నర్సింహాగౌడ్, మేనేజర్ మోహన్, మున్సిపల్ ఏఈ ప్రవీణ్, వెంకటరామయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజన్ కుమార్, శంకర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతుల్లేని క్లినిక్, డయాగ్నస్టిక్ సెంటర్లు మూసివేత

నవతెలంగాణ-సంగారెడ్డి



అనుమతుల్లేకుండా నడిపిస్తున్న ప్రయివేటు క్లినిక్‌ను, డాయగ్నోస్టిక్ సెంటంలను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గాయత్రీ దేవి ఆధ్వర్యంలో శుక్రవారం మూసివేశారు.సంగారెడ్డిలోని పలు ప్రయివేటు ఆస్పత్రులను, డయాగ్నస్టిక్స్ సెంటంల్లో శుక్రవారం జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమతులు లేకుండా నడుస్తున్న మోతి మహల్ టాకీస్‌రోడ్‌లోని లిమ్రా క్లినిక్, ఎస్ఎస్ డయాగ్నస్టిక్స్, ఎస్వీ డయాగ్నస్టిక్స్ మూసివేయించారు. అనుమతులు లేకుండా ఎవరైనా క్లినిక్‌లు గానీ.. డయాగ్నోస్టిక్ సెంటర్లు గానీ నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వి.రవి, సిబ్బంది పాల్గొన్నారు.

సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-సంగారెడ్డి



చింతా ప్రభాకర్ సంగారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించిన తరువాత మొదటిసారిగా క్యాంపు కార్యాలయానికి శుక్రవారం రావడంతో.. ముందుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ వైకుంఠపురం ప్రధాన అర్చకులు వరదాచార్యులు చింతా ప్రభాకర్‌ను కలిసి వేద పండితుల వేదమంత్రాల నడుమ ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం శాలువాతో సన్మానించి, ఆలయ జ్ఞాపికను ఇచ్చి ప్రసాదాలు అందజేశారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున చింతా ప్రభాకర్‌కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వరలక్ష్మి, వెంకటేశ్వర్లు, నరసింహులు, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంత్రిని సన్మానించిన యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు

నవతెలంగాణ-వట్‌పల్లి

రాష్ట్ర ఆరోగ్య శాఖ, సైన్సు మరియు టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహను మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. తన గెలుపునకు శాయ శక్తుల కష్టపడి పనిచేశాడని శ్రీకాంత్‌రెడ్డిని మంత్రి అభినంది చారు. ముున్ముందు రాజకీయ భవిష్యత్తును తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



నూతన కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ వల్లూర్ క్రాంతినీ నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తనయుడు రమేష్ చౌహాన్ పాల్గొన్నారు.



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బూసారెడ్డిపల్లి గ్రామంలో నవతెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక సర్పంచ్ మంతూరి స్వప్న శశి కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ప్రజా పాలన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ స్వప్న శశి కుమార్ సంబంధిత దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దశరథ్, స్థానిక పంచాయతీ కార్యదర్శి సుమలత, ఎంపీటీసీ సభ్యులు శివకుమార్ ఉపసర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేటలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో జోగిపేటకు చెందిన కడల ప్రభు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు శుక్రవారం చేశారు. అంతకుముందు ఆలయంలో అయ్యప్ప స్వామికి అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

నూతన యజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

నవతెలంగాణ-జహీరాబాద్



నూతన యజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి సాధ్య మవుతుందని ఉద్యానవన అధికారిని శైలజ అన్నారు. జహీరాబాద్ మండల పరిధిలోని రంజోల్, జహీరాబాద్‌లో సాగు చేస్తున్న కూరగాయలు, పూల మొక్కల తోటలను శుక్రవారం పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ.. ఉద్యాన సాగు గురించి వివరించారు. మల్చింగ్ షీట్‌ని ఉపయోగించి పంటలు సాగు చేయ డం వల్ల.. కలుపు మొక్కల నివారణ చేయడమే కాకుండా క్రిమి కీటకాల నుం చి పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా నీటిని కూడా సంరక్షించుకోవచ్చు అని వివరించారు. మల్చింగ్ షీట్ ద్వారా సాగు చేసే రైతులకు ఉద్యాన శాఖ తరపున సబ్సిడీ కూడా అందిస్తున్నామని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యానపంటల సాగులో ఏవిధమైన తెగుళ్ల గురించి గానీ, పురుగు మందుల గురించి గానీ ఎలాంటి సమస్యలు ఉన్నా.. తమ దృష్టికి తీసుకువస్తే క్షేత్ర స్థాయిలో పరిశీలించిసూచనలు అందజేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమా ర్, రైతులు అరుణ్‌కుమార్, మోహన్‌రెడ్డి,వీరన్నసంపత్ తదితరులు పాల్గొన్నారు.

నల్లూరు, ఊట్లలో ప్రజాపాలన



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని నల్లూర్, ఉట్ల గ్రామపంచాయతీల్లో ఐదో రోజు శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్, సర్పంచులు జనార్దన్, కొరివి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రజా పాలనకు సంబంధించి దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీడీవో రాములు, తహసీల్దార్ రవికుమార్, ఆర్ఐ జయ ప్రకాష్, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ మల్లేష్, ఐకెపి సీసీ భారతి, సోలక్పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, ఉట్ల ఉపసర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

20వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమం

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలోని 20వార్డ్‌లో బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆకుల శివ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శివ మాట్లాడుతూ.. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల పథకంపై వార్డు ప్రజలకు వివరించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, మున్సిపాల్టీ అధికారులు పాల్గొన్నారు.

'వట్‌పల్లి'ని అభివృద్ధి చేసే బాధ్యత నాదే..

- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర
- మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన, గ్రామసభలకు హాజరు

నవతెలంగాణ-వట్‌పల్లి



వట్‌పల్లి మండలాన్ని అన్ని రంగాల్లో.. అన్ని రకాలైన అధునాతన హంగులతో అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సైన్స్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రజా పాలన, గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొమ్మిదన్నర ఏండ్ల తర్వాత ప్రజల ఆశీర్వాదంతో ప్రజాపాలన ఏర్పాటైందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాను విద్యాశాఖ మంత్రిగా కొనసాగినప్పుడు ఆందోల్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను మెరుగుపర్చినట్టు గుర్తు చేశారు. అదేవిధంగా రాయికోడు, వట్‌పల్లి మండల కేంద్రాల్లో వ్యవసాయ మార్కెట్ యార్డులను నెలకొల్పినట్టు చెప్పారు. నాడు ఐదు లక్షలకు ఎకరా ఉన్న భూమి.. మార్కెట్ యార్డు నిర్మాణాలతో నేడు కోటికి పైగా ధర పలుకుతున్న దన్నారు. తొమ్మిదిన్నార ఏండ్ల తర్వాత మళ్లీ తనను గెలిపించి.. వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు అప్పజెప్పినందుకు ప్రతీ ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు. అభివృద్ధితో ప్రజలందరీ రుణం తీర్చుకుంటానన్నారు. త్వరలోనే రోడ్లకు మరమ్మత్తులు, మండల కేంద్రంలో ఆర్ఎస్ ఫంక్షన్ హాల్ నుంచి పెట్రోల్ పంపు వరకు రోడ్డు వెడల్పుతో పాటు స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీ కాలువలను నిర్మిస్తానన్నారు. మండలంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రాగానే.. మళ్లీ ప్రజల వద్దకే పాలన వచ్చిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులనే ఇండ్ల వద్దకు పంపుతున్నట్టు గుర్తు చేశారు. ప్రతీ ఒక్కరూ ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమది దొరల పాలన కాదు.. ప్రజల పాలన అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవో పాండు, మండల ప్రత్యేక అధికారి ఫీరాంగి, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఇన్చార్జి ఎంపీడీవో అశోక్, డిప్యూటీ తహసీల్దార్ శంబిరెడ్డి, ఐకేపీ చంద్రశేఖర్, ఎంపీపీ పత్రి కృష్ణవేణి, సర్పంచ్ సురేఖ, షాద్నగర్ సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ రాదాబాయి తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి పరామర్శ..

వట్‌పల్లి మండలంలోని గొర్రెకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ శేఖర్ తల్లి వీరమణెమ్మ వారం క్రితం మృతి చెందింది. అయితే శుక్రవారం వట్‌పల్లి ప్రజాపాలనలో పాల్గొన్న మంత్రి.. తిరుగు ప్రయాణంలో.. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలు వీరమణెమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గ్రామంలో మంచి పేరు ఉన్న వ్యక్తి సుమారు 100 ఏళ్లకు పైబడి బతికి.. ఇటీవలే మృతి చెందడం బాధకరమన్నారు. ఆపదలో ఉన్న వారిని మణెమ్మ అక్కున చేర్చుకుని.. ఆదుకునేదని కొనియాడారు. మంత్రి వెంటమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ జోషి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగమేశ్వర్ విశ్వాసి, మాజీ సర్పంచ్ హేమలత, షాద్నగర్ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గీతం అధ్యాపకులకు పరిశోధనా ప్రాజెక్టులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

మనదేశంలోని వివిధ ఫౌండేషన్లు, పరిశోధనా సంస్థల నుంచి గీతం అధ్యాపకులకు ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్టులు మంజూరయినట్టు గీతం ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ సి.భరణి చంద్ర కుమార్‌కు లోపాలను అధిగమిస్తూ, తప్పును తట్టుకుని నీటి అడుగున ప్రయాణించే వాహన నమూనా రూపకల్పన కోసం ఐఐటీ గౌహతి సాంకేతిక ఆవిష్కరణ, అభివృద్ధి ఫౌండేషన్ (ఐఐటీజీ-టీఐడీఎఫ్) రూ.11 లక్షల గ్రాంటును మంజూరు చేసినట్టు తెలిపారు. అదే స్కూల్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ప్రఫుల్ల కుమార్ స్వైన్ రేకుల కదలికతో నీటి అడుగున నడిచే వాహనం రూపకల్పన, అభివృద్ధి కోసం గౌహతి సాంకేతిక ఆవిష్కరణ, అభివృద్ధి ఫౌండేషన్ రూ.10 లక్షల గ్రాంటును మంజూరు చేసిందన్నారు.దీనికి అదనంగా, స్కూల్ ఆఫ్ బిజినెస్‌లోని ఫై నాన్స్ విభాగం ప్రొఫెసర్ ఎం.జయశ్రీకి భారతీయ ఫార్మాస్యూటికల్ పరిశ్రమ నుంచి ఓ నమూనాతో పర్యావరణ, సమాజం, పరిపాలన (ఈఎస్), సంస్థ పనితీరుపై అధ్యయనం చేయడానికి గాను భారత విద్యా మంత్రిత్వ శాఖ ఐసీఎస్ఎస్ఆర్ ద్వారా రూ.8 లక్షల గ్రాంటును మంజూరు చేసినట్టు ఆయన వెల్లడించారు. విశిష్ట విజయాలతో పాటు పరిశోధనా రంగంలో విశేష కృషి చేస్తున్న ప్రొఫెసర్ భరణి చంద్రకుమార్, డాక్టర్ ప్రఫుల్ల కుమార్ స్వైన్, ప్రొఫెసర్ జయశ్రీలను వీసీ అభినందించారు.

రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌పై నిఘా పెంచాలి

సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు..

నవతెలంగాణ-సంగారెడ్డి

చౌక ధర దుకాణాల బియ్యం బ్లాక్ మార్కెటింగ్ కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో జిల్లా పౌరసరఫరాల అధికారులు, డీఆర్‌డీఓ, డీసీఓ తదితరులతో శుక్రవారం సమావేశమై వానాకాలం సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు, ఏర్పాటుచేసిన సెంటర్లు, గన్ని బ్యాగుల వివరాలు, రేషన్ కార్డుల పెండింగ్, రైస్ మిల్లింగ్ కెపాసిటీ, మిల్లర్ల వివరాలు, సీఎంఆర్ డెలివరీ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చౌక ధర దుకాణాల బియ్యం బ్లాక్ మార్కెట్ కు తరలకుండా గట్టి నిఘా పెంచాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ పెంచి, రెగ్యులర్గా విస్తృతమైన తనిఖీలు చేపట్టాలని సూచించారు. మిల్లర్లు త్వరితగతిన కస్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) అందించేలా చర్యలు తీసుకోవాల న్నారు. నాణ్యమైన కస్టం మిల్లింగ్ రైస్‌ను తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు వానాకాలం-ఖరీఫ్ కు సంబంధించి 96 శాతం సీఎంఆర్ పూర్తయిందని, రబీకి సంబంధించి 31శాతం పూర్తయిందని పౌరసరఫరాల అధికారులు కలెక్టర్కు తెలిపారు. వందశాతం సీఎంఆర్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ వనజాత, సివిల్ సప్లయి డీఎం సుగుణ బాయ్, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, డీసీఓ తుమ్మ ప్రసాద్, అదనపు పీడీసూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల డాటా ఎంట్రీ వందశాతం కరెక్టుగా జరగాలి

- ఏ ఒక్క దరఖాస్తు మిస్ కావొద్దు
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రజా పాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తి అవగాహనతో ఎలాంటి తప్పులు లేకుండా చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. ప్రజా పాలన దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంపై ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, టీం లీడర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దరఖాస్తుల స్వీకరణతో పాటు డేటా ఎంట్రీ కూడా చాలా ముఖ్యమైనదన్నారు. దరఖాస్తులోని వివరాలు ఆన్‌లైన్ చేసిన తర్వాత ఆ వివరాలతోనే వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఆ మేరకే అర్హులకు పథకాలు అందిస్తారన్నారు. డేటా ఆన్లైన్ ఎంట్రీ చేయడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా కరెక్ట్‌గా చేయాలన్నారు. డాటా ఎంట్రీ చేయించే బాధ్యత టీం లీడర్ దన్నారు. ప్రాపర్ గా పర్యవేక్షణ చేయాలని, డేటా ఆన్లైన్ నమోదు చేయడంలో సంబంధిత కౌంటర్ ఇన్చార్జి సహకారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డేటా ఎంట్రీ సంబంధిత ఎంపీడీవో/తహసీల్దార్/మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో మాత్రమే చేయించాలని, అదేవిధంగా పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. ఎవరైనా డేటా ఎంట్రీ ఆపరేటర్లు తప్పులు చేసినట్లయితే వెంటనే మార్చాలని సూచించారు. చివరి నిమిషంలో తొందరపడకుండా ప్రణాళికతో సజావుగా పూర్తి చేయాలని తెలిపారు. డాటా ఎంట్రీ కి సంబంధించి సంబంధిత ఎంపీడీవో /తహసిల్దార్/ మున్సిపల్ కమిషనర్ /టీం లీడర్ పూర్తి బాధ్యత వహించాలన్నారు.మండలం, మున్సిపాలిటీలలో ఉన్న ఆపరేటర్ల సేవలను వినియోగించుకోవాలని, ఇంకా అవసరం ఉంటే ప్రైవేట్ ఆపరేటర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ముందస్తు ప్రణాళికతో నిర్ణీత సమయంలోగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని సూచించారు . ఏవేని సందేహాలు ఉన్నట్లయితే జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలన్నారు. అంతకుముందు ప్రజాపాలన దరఖాస్తులలోని అంశాలకు సంబంధించిన డేటా ఎంట్రీ ఏ విధంగా చేయాలన్న దానిపై మాస్టర్ ట్రైనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.పలువురు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంపీడీవోలు తహసీల్దార్లు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,తహసీల్దార్లు, ఎంపీడీవోలు, డేటాఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు నింపడంలో ప్రజలకు సహకరించాలి..



ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు సరిగ్గా దరఖాస్తులు నింపేలా సహకరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత కౌంటర్ ఇన్చార్జిలకి సూచించారు. దరఖాస్తుల్లో ఏవేని వివరాలు పూరించనట్లయితే, వారికి తెలియజేసి పూర్తి వివరాలతో దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. సంగారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని 31వ వార్డుకు సంబంధించి విద్యానగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు పెట్టిన కౌంటర్లు, సిబ్బంది వివరాలను కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దరఖాస్తులు పూర్తి స్థాయిలో నింపలేని వారికి, నిరక్షరాస్యులకు దరఖాస్తులను పూరించడంలో పూర్తి సహకారాన్ని అందించాలని సూచించారు. ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న తీరుతెన్నులను, రిజిస్టర్లలో నమోదు చేసిన వివరాలను పరిశీలించా రు. ప్రజలకు దరఖాస్తుఫారాలు అందుబాటులో ఉంచారా అని ఆరా తీశారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్‌సు జాత, ఆర్డీఓ రవీందర్‌రెడ్డి, తహసిల్దార్ తదితరులు ఉన్నారు.

ప్రజా పాలన, గ్రామసభను పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ-ఝరాసంగం



మండలంలోని దేవరంపల్లి, గినియార్పల్లి, చిలేమామిడి, చిల్కెపల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిలేమామిడి గ్రామంలో గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభను జహీరాబాద్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం రైతుబంధు పథకం, ఆసరా పెన్షన్ ద్వారా లబ్ధి పొందుతున్నవారు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. అభయ హస్తం ఆరు గ్యారెంటీలకు ఈనెల 6 తేది గడువు కాగా లబ్దిదారులు ఎవరు కూడా నిరాశ చెందొద్దని, మరో రెండు రోజులు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీవో సుజాత, ఏపీవో రాజ్ కుమార్, ఏపిఎం బాలకృష్ణ, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా సరోజనమ్మ గుట్ట



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల సరోజనమ్మ గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సరోజనమ్మ గుట్ట జాతరలో భాగంగా శుక్రవారం సాయంత్రం అమ్మవారిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుట్ట అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గుట్టపై భక్తుల కోసం వసతి సౌకర్యాలు, ఆలయ ప్రాంగణం విస్తరణ, తదితర కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇప్పటికే ఆలయం వరకు సీసీరోడ్డు నిర్మించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లలిత సోమిరెడ్డి, కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, ఒగ్గు సుచరిత కొమురయ్య బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, వార్డు కమిటీ అధ్యక్షులు నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తాం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



రాజకీయాలకు అతీతంగా 6 గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోల సంజీవ రెడ్డి అన్నారు. మండలంలోని జూకల్, వెంకటాపూర్ గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడం కోసమే దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు చెప్పారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఆరోగ్య శ్రీ ని ఐదు లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో మిగిలిన నాలుగు గ్యారెంటీలను అమలు చేస్తామ న్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్‌లు, రమేష్ చౌహన్ ఎంపీపీ తనయుడు, అశోక్ రెడ్డి ఎంపీటీసీ, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ మండలం నాయకులు దత్తు గౌడ్, దామన్న మాజీ ఎంపీటీసీలు, వెంకన్న, రఘునాథ్, శివకుమార్ యూత్ మండలనాయకులు, నగేష్ ఉపసర్పంచ్, రాములు వార్డు సభ్యులు, జ్ఞానేశ్వర్‌రెడ్డి, మల్లగొండ, రాజిరెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐదో తరగతిలో ప్రవేశాలకు నేడే లాస్ట్‌డేట్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్


మండలంలోని జుక్కల్ శివారులో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఐదో తరగతి లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపల్ మీరావలి తెలిపారు. 2023-24 సంవత్సరంలో నాలుగో తరగతి చదువుకున్న విద్యార్థులకు మాత్రమే అర్హులు అన్నారు. విద్యార్థులు మీసేవ సెంటర్లో ఈనెల 6 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వచ్చేనెల 11న ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు. ఉదయం 11 గంటల నుండి 1 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు.

పేదల సంక్షేమానికే 'ప్రజా పాలన'



నవతెలంగాణ-సదాశివపేట

పేద ప్రజల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. 19వ వార్డు కౌన్సి లర్ పట్నూరి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సంగమే శ్వర మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై.. ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మా ట్లాడుతూ.. గత పదేండ్ల దొరల పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బ ందులు పడ్డారని ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పారీటతోనే సాధ్యమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన 48 గంటల్లోనే పథకాలను అమలు చేశారన్నారు. తెలంగాణ ఇచ్చిన సోని యమ్మ, జోడో యాత్రలో రాహుల్ గాంధీ ప్రజల కష్టన ష్టాలు తెలుసుకొని పేద ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకా లను ఎన్నికల మేనిఫెస్టో పెట్టార న్నారు. ఇచ్చిన హామీలన్నింటినీ త్వరలోనే అమ లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్య క్షులు మునిపల్లి సత్యనారాయణ, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పట్నం సుభాష్, కౌన్సిలర్ గుండు రవికుమార్, రమేష్, నాయకులు కడాల ఆంజనేయులు, అనిల్ రెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆకుల శోభ, సంబంధిత అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



కొండాపూర్ : మండలంలోని తొగరుపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నిర్మల రెడ్డి పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఎంపీపీ మనోజ్ రెడ్డి, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు సంద గళ్ళ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



పలు పాఠశాలలో ఎంఈఓ ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-కోహీర్

మండల పరిధిలోని పీచరాగడి ప్రాథమిక పాఠశాల, తాండా(ఏ), తాండా(బీ), పీచరాగడి జెడ్పీహెచ్ ఉన్నత పాఠశాలలను మండల విద్యాధికారి(ఎంఈఓ) శంకర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీచరాగడి పాఠశాలలో పదో తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. ఉన్నతి ప్రోగ్రాం అమలును పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాన్ని విన్నారు. తరువాత పాఠశాలల్లో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్‌లో ఉండే సామర్థ్యాలన్నీ వచ్చే విధంగా ప్రోత్సహించాలనిఉపాధ్యాయులను ఆదేశించారు.

శిలాఫలకంపై సీఎం, మంత్రుల పేర్లు పెట్టకపోవడం బాధాకరం

శివంపేట మాజీ సర్పంచ్ నవీన్ గుప్తా



నవ తెలంగాణ-నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేట పట్టణంలోని తూప్రాన్, నర్సాపూర్ ప్రధాన రహదారి డివిడర్ ఏర్పాటు చేసిన బట్టర్‌ఫ్లై లైట్ల ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖల పేర్లు పెట్టకపోవడం బాధాకరమని శివంపేట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా ప్రోటోకాల్ కోసం నిత్యం మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీత రెడ్డికి శుక్రవారం సాయంత్రం శివంపేటలో ప్రారంభించిన బటర్‌ఫ్లై లైట్ల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంపై ప్రోటోకాల్ పాటించాలని ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పేరు మంత్రుల పేర్లు పెట్టకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్, జంగం వెంకటేష్, కొడకంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు



నవతెలంగాణ-మెదక్

ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం నూతన సంత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం, రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గంగా నరేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, మండలాల బాధ్యులు సురేష్, సత్యం, రామక్రిష్ణ, రమేశ్, రేణుక, శ్రావణి, రాణి, పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రజాపాలన వివరాలను వెబ్ సైట్‌లో నమోదు చేయాలి

- కలెక్టర్ రాజర్షి షా





నవతెలంగాణ-మెదక్

ప్రజా పాలనలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ నమోదుపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల 28 నుంచి 6వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను డాటా ఎంట్రీ ఆపరేటర్లు పరిశీలించి దరఖాస్తుల్లో ఉన్న పూర్తి సమాచారాన్ని కచ్చితంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. నమోదు చేసే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మున్సిపాలిటీలలో 55 బృందాలు, గ్రామపంచాయితీలలో 425 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ బృందంలో ఒక డాటా ఎంట్రీ ఆపరేటర్, ఒక పంచాయతీ సెక్రెటర్ ప్రజాపాలన దరఖాస్తుల కౌంటర్ ఇంచార్జ్ ఉంటారని తెలిపారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను వెబ్‌సైట్‌లో నమోదు చేసేందుకు 319 మంది ప్రభుత్వ డాటా ఎంట్రీ ఆపరేటర్లు, 161 ప్రయివేట్ డాటా ఎంట్రీ ఆపరేటర్లు మొత్తంగా 480 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని మండల కేంద్రాలలో సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కోక్క కంప్యూటర్ ఆపరేటర్‌కు 500 దరఖాస్తులు ఎంట్రీ చేయాల్సి ఉంటుందని తెలిపారు. 6వ తేదీ నుంచి 17వ తేదీలోగా దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్ లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఆధార్, రేషన్ కార్డు, సెల్ నంబర్లను పూర్తి జాగ్రత్తతో తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. ఎంట్రీ చేసిన దరఖాస్తులు ఒక్కటి కూడా గల్లంతు కాకుండా పూర్తి జాగ్రత్త వహించి భద్రపరచాలన్నారు. అన్ని సెంటర్లలో అవసరమైన పనులు పూర్తి చేసేందుకు ఇంటర్నెట్ సదుపాయంతో పాటు నిరంతర విద్యుత్తు సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. పనులన్నింటినీ నాణ్యతతో వేగవంతంగా గడువులుగా పూర్తి చేయాలన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా పారదర్శకంగా పనులు పూర్తి చేయాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ డాటా ఆధారంగానే అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం డాటా ఎంట్రీ ఆపరేటర్ల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, ఈడిఎ సందీప్, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

బలహీనవర్గాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

పేద బడుగు బలహీనవర్గాల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని పలువురు నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని వివరించారు. ఆరు గ్యారంటీలను ప్రజలకు అందించేందుకే ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాల మోసం చేసిందని విమర్శించారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్, ఉపసర్పంచ్ దశరథ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్, నాయకులు సురేందర్ రెడ్డి, ఆర్ఎస్ సంతోష్ కుమార్, రాజేందర్ గౌడ్ , జనార్ధన్, దాచా సంగమేశ్వర్, పండరి, గంగారెడ్డి పాల్గొన్నారు.

8న డీడీఓలకు టీడీఎస్ అవగాహన సదస్సు

కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లాలోని డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులందరికీ ఆదాయపన్ను శాఖ వారి అధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు నూతన కలెక్టర్ కార్యాలయములోని అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు జిల్లాలోని ప్రతి డీడీఓ తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఆదాయపన్నుకు సంబంధించిన నియమ నిబంధనలు, సంపూర్ణ విషయ అవగాహన కల్పించి, డీడీఓ లకు, ఉద్యోగులకు అవగాహన రాహిత్యం వలన ఎదుర్కొంటున్న ఐటి పెనాల్టీలు రాకుండా ఉండడానికి దోహదపడుతుందన్నారు. ఈ సదస్సు కు డీడీఓలతో పాటు, జిల్లా ట్రెజరీ అధికారులు, ఆడిట్ అధికారులు హాజరు కావాలని ఆదేశించారు.

ఆరు గ్యారంటీల పథకానికి మంచి స్పందన

దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-చేగుంట

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలకు మంచి స్పందన వస్తుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. చేగుంట మండలం కర్నాల్ పల్లి, ఉమ్మడి మండలం కసంపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరయ్యారు. దరఖాస్తుల విషయాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల వద్ద నుంచి విశేష స్పందన రావడంతో సంతోషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పథకాలను ప్రజల వద్దకు అందించలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. 6వ తేది చివరి రోజు కావడంతో మిగిలిపోయిన వారు దరఖాస్తులు చేసుకునేలా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ప్రతి దరఖాస్తుదారుడికి రసీదు తప్పకుండా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గియాస్ వున్నిసా బేగం, ఎంపీడీవో ఆనందమేరి, ఏఎన్ఎం అనురాధ, మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, రాంపూర్ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్, సర్పంచులు సంతోష్, నరసింహ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు సాయి కుమార్ గౌడ్, అన్నం ఆంజనేయులు, ఫకీర్ నాయక్, రాజు పుర్రా ఆగం, బాల్రెడ్డి, మోహన్ నాయక్, సంద్రుగు శ్రీకాంత్, కన్నారం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారంటీలను పక్కా అమలు చేస్తాం

టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్



నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలను పక్క అమలు చేస్తామని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ అన్నారు. శుక్రవారం ప్రజా పాలనలో భాగంగా నర్సాపూర్ మండల పరిధిలోని మాడాపూర్, మూసాపేట్, మహమ్మదాబాద్, ఎల్లారెడ్డి గూడ తండాలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్‌తో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు . సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల దరఖాస్తులు స్వీకరణ



నవతెలంగాణ-చేగుంట

మండలంలోని చందాయపేట గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలనలో ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను సర్పంచి బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు ప్రారంభించి, అర్హులైన వారి దగ్గర నుండి అధికారులు దరఖాస్తు ఫారాలను స్వీకరించారు. సర్పంచ్ మాట్లాడుతూ మహాలక్ష్మి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత, పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఒక్కరూ వీటిని ఉపయోగించుకోవాలని, కొత్త రేషన్ కార్డు లేని వాళ్ళు అందరూ దరఖాస్తులు ఆరవ తేదీ వరకు గ్రామపంచాయతీ దగ్గర దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ హనుమంతరావు, సీనియర్‌అసిస్టెంట్ శ్రీశైలం, ఏపీవో శ్వేత, సెక్రెటరీ కృష్ణ, ఆర్ఐ సంతోష్, ఐసిడిసి సూపర్వైజర్ సువర్ణ, ఏఎన్ఎం అనురాధ, సబ్ ఇంజనీర్ వంశీ, ఏఈఓ అశోక్ రెడ్డి, ఏఈఓ ప్రవీణ్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రదీప్, సి ఎస్వామి, వార్డ్ మెంబర్లు, కోఆప్షన్ మెంబర్లు, ఆశవర్కర్లు, వివోలీడర్లు, తదితరులు పాల్గొన్నారు.

మురళీధర్ యాదవ్ అసమర్థత వల్లే నర్సాపూర్ వెనకబాటు

- అవిశ్వాసంలో భయంతోనే మురళీధర్ యాదవ్ రాజీనామా
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్,
- నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ అసమర్థత వల్లే నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధిలో వెనకబడిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ అశోక్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్‌లు అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయలేదని మురళీధర్ యాదవ్ మాట్లాడడంలో ఎటువంటి అర్థం లేదన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.65 కోట్లు మంజూరు చేసిందన్నారు. మురళీధర్ యాదవ్ చేతగానితనం వల్లే అందులో రూ.15 కోట్లు మాత్రమే అభివృద్ధి పనులకు ఖర్చు పెట్టారన్నారు. మిగతా రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు చేయాల్సి ఉండగా మురళీధర్ యాదవ్ కమిషన్ అడగడం వల్లే టెండర్లు వేసేందుకు కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రాలేదని విమర్శించారు. మురళీధర్ యాదవ్ గత 25 సంవత్సరాలుగా నర్సాపూర్ సర్పంచిగా ఆయన భార్య జడ్పీ చైర్ పర్సన్‌గా, ప్రస్తుతం ఆయన మున్సిపల్ చైర్మన్‌గా పదవులు చేపట్టి నర్సాపూర్ పట్టణానికి చేసిందేమీ లేదన్నారు. మురళీధర్ యాదవ్ కౌన్సిలర్‌గా మున్సిపల్ చైర్మన్‌గా అయ్యేందుకు బీఆర్ఎస్ పార్టీ పెట్టిన బిక్ష అన్నారు. అటువంటి పార్టీని విమర్శించడం మురళీధర్ యాదవ్‌కు తగదన్నారు. మురళీధర్ యాదవ్ స్వచ్ఛందంగా చైర్మన్ పదవికి రాజీనామా చేయలేదని, అవిశ్వాసంలో ఓడిపోతానన్న భయంతోనే రాజీనామా చేశారన్నారు. నర్సాపూర్ పట్టణంలో వివిధ ప్రభుత్వ భవనాలను కూల్చివేయగా వచ్చిన స్క్రాప్‌ను మురళీధర్ యాదవ్ అక్రమంగా అమ్ముకున్నాడన్నారు. మురళీధర్ యాదవ్ అక్రమ ఆస్తులను త్వరలో బయటకు తీస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామచందర్, బీఆర్ఎస్ నాయకులు బాల్ రెడ్డి, కుమ్మరి నాగేష్, ఆంజనేయులు జ్ఞానేశ్వర్ సాగర్ రాకేష్ గౌడ్, కొండి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతలు



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని చిలపల్లిలో గ్రామంలో శుక్రవారం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర బాధ్యులు ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతలను పంపిణీ చేశారు. హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు భజనలు కీర్తనలు పాడుతూ ఇంటింటికి తిరిగి అయోధ్య రాముని అక్షింతలతో పాటు, భవ్య రామ మందిర నిర్మాణ నమూనా చిత్రపటం, కరపత్రాన్ని అందజేశారు. శనివారం మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలో రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేయనున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర బాధ్యులు సీతారామారావు, రవి వర్మ, వీరప్ప, సతీష్ గౌడ్ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు రాయిని రాములు, సాయిరెడ్డి, విట్టల్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



నవతెలంగాణ-మెదక్

న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తామని మెదక్ ఎమ్మెల్యే డా.మైనం పల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గ శాసన సభ్యులుగా ఎన్నికైన డా. మైనంపల్లి రోహిత్‌ను శుక్రవారం మెదక్ కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ వాదులు ఘనంగా సత్కరించారు. సీనియర్ న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జెన్నారెడ్డి, సెక్రటరీ శ్రీపతిరావ్, అడ్వకేట్ హౌజింగ్ వెల్ఫేర్ సోసైటీ ప్రెసిడెంట్ లక్ష్మణ్ కుమార్, శోభన్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, పోచయ్య, జీవన్ రావ్, పవన్ శ్రీకర్ రావ్, బాలయ్య, సుభాష్ గౌడ్‌లు ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ న్యాయవాదులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాటా డుతూ న్యాయవాదుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. న్యాయవాదులకు పెండింగ్‌లో ఉన్న హౌజ్ సైట్ ప్లాట్‌లను అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. న్యాయ వాదుల సమస్యలపై జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి న్యాయవాదుల సమస్యల కృషికి చర్యలు చేపడ తామన్నారు. అదే విధంగా జూనియర్ న్యాయవాదులకు వెల్ఫేర్ నుంచి రావాల్సిన గౌరవ వేతనం పై సమీక్షా సమావేశంలో చర్చించడంతో పాటు సీనియర్ న్యాయవాధులకు గౌరవ వేతనం రూ. 5 వేలతో పాటు రూ.5 లక్షల ప్రమాద భీమాను వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటానని హామినిచ్చారు. తమ సమస్యలపై అందజేసిన వినతి పత్రంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం పట్ల న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. న్యాయవాదులు సంజీవ్ రెడ్డి, దామోదర్, లల్లూ, ప్రశాంత్‌లతో పలువురు న్యాయవాదులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ సంఘం టీపీటీఎఫ్ అధ్వర్యంలో 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రమేష్ , సురేందర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తున్నట్టు తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, శ్రీనివాస్, కవిత, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

వధూవరులను ఆశీర్వదించిన సుహాసిని రెడ్డి



నవ తెలంగాణ-కౌడిపల్లి

నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మహిళా నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి ఆశీర్వదించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక సిఎస్ఐ చర్చిలో కౌడిపల్లి గ్రామానికి చెందిన గొర్రెలింగం లక్ష్మి దంపతుల ఏకైక పుత్రిక ప్రవళిక, రాజు వివాహం జరగడంతో వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రం కిషోర్ గౌడ్, వీరేశం గౌడ్, ఏసు, విజయ్ కుమార్, నరేష్, బబ్లు, గొర్రె ఏసు, తదితరులు పాల్గొన్నారు

ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్



నవతెలంగాణ-మెదక్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని మెదక్ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని 25, 26, 27, 28వ వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ సందర్శించి ప్రజలు ఇస్తున్న దరఖాస్తులను పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు అకిరెడ్డి కృష్ణరెడ్డి, గడ్డమీది యశోద కృష్ణ గౌడ్, కాసపురం షేకమ్మ మధు, శివునూరి మమత ప్రవీణ్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఒమర్ మొహియుద్దీన్, భారాస ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, నాయకులు మధు ప్రవీణ్ గౌడ్, గంగ వెంకటేశం, మున్సిపల్ అధికారులు భూపాల్ రెడ్డి, భట్టి చంద్రమోహన్, ట్రాన్స్ కో సబ్ ఎఈ ఖలీల్, సిబ్బంది జ్యోతి, కిషన్ పాల్గొన్నారు.

చాయిక్లబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త ఆహ్వానం మేరకు శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చాయ్‌క్లబ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చాయి క్లబ్ నిర్వాహకులు అనిల్, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, మండల అధ్యక్షుడు మారుతి, పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్, ఎంఎస్ఎస్ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, రామయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్, మండల సేవాదళ్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఆకుల బాలయ్య, బోయిని చంద్రం, కాకి రాజయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్, జాల శ్రీకాంత్, శ్రీకాంత్ గౌడ్, పంజా బాబు, కన్నాపురం బాగా గౌడ్ ,సామల మహేష్ మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ ఉల్లంగించారని అధికారులపై ఆగ్రహం





నవ తెలంగాణ-కౌడిపల్లి

ఫోటో కాల్ ఉల్లంఘించారని అధికారులను బీఆర్ఎస్ నాయకులు నిలదీసి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రజా పాలనలో సందర్భంగా తునికి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్, ఉప సర్పంచ్ ను పిలవకుండానే గ్రామసభ స్టార్ట్ చేయడంపై అంతర్యం ఏమిటని ఎంపీడీవో శ్రీనివాసులు సర్పంచ్ సాయిలు, ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నిలదీసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా బిజెపి నాయకులు మోడీతో ఉన్న ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని అధికారులతో వాగ్వాదానికి దిగారు. అనంత తునికి ప్రజా పాలన సభను డిఆర్ డిఓ ,ప్రజా పాలన నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్ సభను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 19వేల965 అప్లికేషన్లు వచ్చాయని, ఇతర సమస్యలపై 40,324 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఎక్కువగా గృహజ్యోతి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు వస్తున్నాయని రేపటి నుంచి మండల కేంద్రాల్లో కంప్యూటరీకరణ జరుగుతుందని ఈరోజు జిల్లా కలెక్టర్ తో కంప్యూటర్ ఆపరేటర్లకు అవగాహన కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజా పాలన సభలో దరఖాస్తులు పెట్టుకొని ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన కలెక్టర్



నవతెలంగాణ-సంగారెడ్డి

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వల్లూరు క్రాంతి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం సంగారెడ్డిలోని దామోదర్ రాజనర్సింహ్మా నివాసంలో కలెక్టర్ క్రాంతి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కొమురవెల్లి మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ నియామకం



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ నియామకానికి రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు 20 మంది ధర్మకర్తలను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ సభ్యులుగా పర్పాటకం లక్ష్మారెడ్డి, కొమ్ము రాజేశ్వరి, అంబాల ఉమారాణి, అల్లం శ్రీనివాస్, పయ్యావుల ప్రవీణ్ యాదవ్, బోయిని సాయికుమార్, లింగంపల్లి శ్రీనివాస్, ముస్త్యాల దామోదర్, ఎర్ర బచ్చలి శ్రీనివాస్, మేడికుంట శ్రీనివాస్, తిరుమల నర్సింలు, చీపురు బిక్షపతి, కాయిత మోహన్ రెడ్డి, గడ్డం వీరభద్రప్ప, పత్య శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్, కామిడీ రమణారెడ్డి, చీపిరి కిరణ్ కుమార్ యాదవ్, బండారు మధుసూదన్, కే అంజయ్య యాదవ్ నియామకమయ్యారు, పునరుద్ధరణ కమిటీ సభ్యులు శనివారం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం పర్పాటకం లక్ష్మారెడ్డిని పునరుద్ధరణ కమిటీ చైర్మన్‌గా ఎన్నుకోనున్నట్లు సమాచారం.

న్యాయవాదుల క్లర్క్స్ నూతన కార్యవర్గం నియామకం



నవతెలంగాణ-సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కోర్ట్ న్యాయవాదుల క్లర్క్స్ అధ్యక్షులుగా 3వ సారి జి బిక్షపతి నియామకం అయ్యారు. ఉపాధ్యక్షులుగా టి. సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా నవాజ్ ఖాన్, జాయింట్ సెక్రటరీగా కృష్ణ, కోశాధికారిగా జి.కృష్ణ, సలహాదారులుగా కే.ప్రభాకర్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా జహంగీర్, సర్దార్, టీ. ప్రవీణ్, డి. రాజు నియామకమయ్యారు.

మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి

ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు రవీందర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు, మత్స్యకార ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతం కోసం కృషి చేస్తానని ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకార ఉత్పత్తి దారుల సంఘాల పాలకవర్గ సభ్యులకు సంఘం పనితీరుపై ఎప్పటికప్పుడు సమక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఫిషరీస్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఛైర్మెన్ పొన్నబోయిన శ్రీనివాస్, కార్యదర్శి ఆళ్ళ రాములు, డైరెక్టర్లు యెడల వనేష్, కోల లింగయ్య, పిట్టల బాలయ్య, గీకురు సంపత్, బొడిగే రాజయ్య, సున్నపు రమేష్, పొన్నం మల్లయ్య, మౌటం ఐలయ్య, పోలుఆంజనేయులు ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘ నాయకులు, యువకులు, మత్స్యకార సంఘ అధ్యక్షులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రజా విజ్ఞప్తులను తక్షణమే అమలు చేయాలి



నవతెలంగాణ- గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా తీసుకుంటున్న ప్రజా విజ్ఞప్తులను వెంటనే అమలు చేయాలని గజ్వేల్ మండలం కొలుగూరు ఎంపీటీసీ జ్యోతి స్వామి అన్నారు. శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు దరఖాస్తు ఫారాలను అందజే శారు. ప్రజాపాలన పేరిట తీసుకున్న ప్రజా విజ్ఞప్తులు, వారికి కావల్సిన ఇండ్లు ,పెన్షన్స్, ఉచిత 200 యూనిట్స్ విద్యుత్తు, ఉచిత గ్యాస్, మహాలక్ష్మి తదితర సంక్షేమ పథకాల అమలుకోసం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఐదు గ్యారంటీలను ప్రజలకు అమలు చేచాలని, ఇప్పటికే నెల రోజులు గడిచిం దని మరో రెండు నెలలు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వానికి గడువు ఉందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెం టీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజాపాలన పేరిట ప్రజలను గారడి చేయవద్దన్నారు. మాజీ సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు.

ముందుకురాని కాంట్రాక్టర్‌లు.. మూలుగుతున్న నిధులు

- పెండింగ్‌లో పడ్డ కమ్యూనిటీ హాల్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో మంజూరైన వివిధ అభివృద్ధి పనులకు కమ్యూనిటీ, ఆరోగ్య ఉప కేంద్రాలు, ఎస్సీ బీసీ మైనార్టీ తదితర కమ్యూనిటీ హాల కోసం నిధులు కేటాయించి టెండర్లు పిలవగా ఏ ఒక్క కాంట్రాక్టర్ ముందుకు రాలేదు. దీంతో నిధులు ఇప్పటికీ మురిగిపోతున్నాయి.

అసంపూర్తిగా భవన నిర్మాణాలు

జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామంలో వేడుక మండపం నిర్మించారు. అసంపూర్తిగా ఉన్న డైనింగ్‌హాల్, వంటగది, మరుగుదొడ్లు మూత్రశాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.35లక్షల నిధులను మంజూరు చేసింది. పనులు చేసేందుకు అధికారులు అంతర్జాలం ద్వారా కాంట్రాక్టర్లకు పనులు అప్పగించుదామంటే వారు ముందుకు రాలేదు. ఒక్కొక్క అభివృద్ధి పనికి 8 నుంచి 12 సార్లు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. వట్టిపల్లిలోనే కాదు గజ్వేల్ నియోజకవర్గంలో చాలా చోట్ల ఇలాంటి పరిస్థితి నెలకొంది. గజ్వేల్ మండలం కొడకండ్లలో కళ్యాణ మండపంకు రూ.25 లక్షలు కేటాయించగా 8సార్లు టెండర్లు పిలిచారు. బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రానికి రూ.16 లక్షలు కేటాయించగా తొమ్మిది సార్లు టెండర్లు పిలిచారు. మండలం వట్టిపల్లి గ్రామంలో మరుగుదొడ్లు, మూత్రశాల నిర్మాణాలకు రూ.35 లక్షలు కేటాయించగా 12సార్లు టెండర్లు పిలిచారు. కొండపాక మండలంలో మెట్పల్లి ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.12 లక్షలు కేటాయించగా ఆరుసార్లు టెండర్లు పిలిచారు. వర్గల్ మండలం మీనాజీపేట గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రానికి రూ.16.70 లక్షలు కేటాయించగా మూడుసార్లు టెండర్లు పిలిచారు. వర్గల్ మండల కేంద్రంలో ఆరోగ్య ఉపకేంద్రంకు రూ.16.70 లక్షల నిధులు కేటాయించగా మూడుసార్లు టెండర్లు పిలిచారు. ములుగు మండలంలో బండ మైలారం గ్రామంలో డైనింగ్ హాల్ మూత్రశాలలకు కలిసి రూ.57.60 లక్షల నిధులు కేటాయించగా రెండుసార్లు టెండర్లు పిలిచారు. క్షీరసాగర్ గ్రామంలో డైనింగ్ హాల్ వంటగది, మూత్రశాల నిర్మాణానికి కలిపి రూ.13 లక్షలు కేటాయించగా మూడుసార్లు టెండర్లు పిలిచారు. అచ్చాయిపల్లి గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రంకు రూ.16.33 లక్షల నిధులు మంజూరు చేయగా మూడుసార్లు టెండర్లు పిలిచినా ఎవరు ముందుకు రాలేదు. మర్కుక్ మండలంలో శివారు వెంకటాపూర్ ఎస్సీ కమ్యూనిటీ భవనంకు రూ.30.73 లక్షలు, అదే గ్రామంలో బీసీ కమ్యూనిటీ భవనంకు రూ.30.73 లక్షలు, దామరకుంట ఉప కేంద్రానికి రూ.16.35 లక్షలు, ఎర్రవల్లి ఆరోగ్య కేంద్రంకు రూ.16.64 లక్షలను కేటాయించారు. ఈ మూడు పనులకు 16 సార్లు టెండర్లు పిలువగా ఏ ఒక్క కాంట్రాక్టర్ పని చేసేందుకు ముందుకు రాలేదు.

బిల్లులు ఇవ్వకపోవడం వల్లే నిర్లక్ష్యం

రాష్ట్రంలోనే గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నది అప్పటి సీఎం కేసీఆర్ లక్ష్యం. ఇందు కోసం ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని నిధులు పుష్కలంగా మంజూరు చేసినా పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. బిల్లులు సకాలంలో ఇవ్వకపోవడం వల్లే ఈ పనులను పెండింగ్‌లో ఉన్నాయని కాంట్రాక్టర్లు అంటున్నారు. గత ప్రభుత్వంలో పనులు చేసినా బిల్లులు సరిగా రాలేదని అందుకే చేయలేకపోయామంటున్నారు.

తీర్మానాలు సరే...ఆసక్తి ఏది

గ్రామాల్లో అభివృద్ధి పనులకోసం మంజూరైన నిధులతో పనులు చేయించాల్సిన స్థానిక ప్రజాప్రతినిధులు పట్టనట్లు వ్యవహరించారు. గ్రామంలో పలు రకాలైన భవనాలు, కళ్యాణం మండపాలు నిర్మించేందుకు నిధులకోసం ఆయా గ్రామాల్లోని సర్పంచులు, ఎంపీపీ, జెడ్పిటిసి, ఎంపీటీసీ సభ్యులు చొరవ తీసుకుని ప్రణాళికలు రూపొందించారు. మౌలిక వసతుల కోసం నిధులు మంజూరు చేయాలని తీర్మానాలు చేశారు. ఇందులో సీసీ రహదారులు, మురుగు కాల్వలు, కమ్యూనిటీ భవనాలు, కళ్యాణం మండపాలు, ప్రభుత్వ కార్యాలయాల భవనాలు ఉన్నాయి. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన తీర్మానాల ప్రకారం ప్రభుత్వం గజ్వేల్ అభివృద్ధి సంస్థ నుంచి అవసరమైన నిధులను మంజూరు చేసింది. నిధులు వచ్చాక మురుగు కాల్వలు, సీసీ రహదారుల నిర్మాణంపై స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని వెంటనే పూర్తి చేయిస్తున్నారు. వేడుక మండపాలు, కమ్యూనిటీ భవనాలు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీంతో కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఒక్కో పనికి రెండు నుంచి 13 సార్లు టెండర్లు పిలవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈలోగా ఎన్నికల షెడ్యూల వచ్చి ఎన్నికలు జరిగాయి. దీంతో గత నెల రోజుల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఈ పనులపై ప్రత్యేక దృష్టి పెడతారని ప్రజలు ఆశిస్తున్నారు. ఇదిలాఉండగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా గజ్వేల్‌లో మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యే కేసీఆర్ ఉండటం వల్ల ఈ పనులు తిరిగి కాంగ్రెస్ అకౌంట్లోకి వెళ్లే అవకాశం ఉంది. స్థానిక కాంగ్రెస్ నాయకులు మండలాల వారీగా పనులు కేటాయింపు నిధుల కేటాయింపు ఉన్నందున దృష్టి పెట్టి పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రాచరికతత్వంతో మాట్లాడుతున్న కేటీఆర్

యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్



నవతెలంగాణ-గజ్వేల్

రాచరిక పాలన సాగించి తెలంగాణకు యువరాజులా వ్యవహరించిన కేటీఆర్ అధికారం కోల్పోయినప్పటికీ రాచరికతత్వంతో మాట్లాడుతున్నట్లు యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజలు తగిన బుద్ధి చెప్పినా తన రాచరికతత్వం ఇంకా కొనసాగిస్తూ నెలరోజుల పాలనపై పుస్తకం విడుదల చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. గత పది సంవత్సరాలు కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని 420 గాళ్లు ఈ రోజు 35 రోజుల కాంగ్రెస్ హామీల గురించి మాట్లాడటం చూస్తుంటే అధికార వ్యామోహం చాలా స్పష్టంగా కనపడుతుందన్నారు. ప్రజలకు ఎవరు ఏందో తెలుసని, 35 రోజులలోనే ప్రజాపాలన అందించిన ఘనత ఎవరిదో ప్రజలకు తెలుసఅన్నారు. ప్రశ్నిస్తే గొంతు నొక్కిన వాళ్ళు ఈ రోజు మాట్లాడడం చూస్తుంటే జాలి వేస్తుందన్నారు. దళితులకు ముఖ్యమంత్రి అంటిరి, దళితులకు మూడు ఎకరాల భూమి అంటిరి, గిరిజన, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్, ఇంటికో ఉద్యోగమన్నారు, డబుల్ బెడ్ రూమ్‌లు అన్నారు. మొదలు వాటిపై ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకోకపోతే రాబోయే ఎంపీ ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్పి బీఆర్‌ఎస్‌ను భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో కిసాన్ సెల్ కార్యదర్శి అజ్గర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కోడకండ్ల బాలు పాల్గొన్నారు.

రజక సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జగదేవపూర్

మండల పరిధిలోని మునిగడప, బస్వాపూర్ గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన ఇరువురు కుటుంబాలకు మండల రజక సంఘం నాయకులు శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో పలువురు మండల రజక నాయకులు ఆయా గ్రామాలను సందర్శించి వారి కుటుంబాలను పరామర్శించారు. మునిగడప గ్రామంలో మృతి చెందిన వడ్లకొండ యాదమ్మ, బస్వాపూర్ గ్రామంలో మృతి చెందిన బస్వారాజు జయమ్మల కుటుంబ సభ్యులను పరామర్శించి ఇరు మృతుల కుటుంబాలకు రూ.5000 చొప్పున మొత్తం రూ. 10 వేలను సంఘం తరుపున అందజేశారు. కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మండల రజక సంఘం గౌరవాధ్యక్షులు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, రాచకొండ, యాదగిరి కోశాధికారి రాచకొండ బాల్ నర్సయ్య సంయుక్త కార్యదర్శులు రాచమల్ల నర్సింలు, పాండు, బస్వరాజు ఏగొండ, ఆయా గ్రామాల రజక సంఘం సభ్యులు వడ్లకొండ వెంకటయ్య, చందు, శివకృష్ణ, సురేష్, యాదగిరి తిగుల్ నర్సాపూర్ మాజీ ఎంపిటీసి మాసపాక శకుంతల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

లయన్ క్లబ్ ఆఫ్ స్నేహ పేదవాళ్ళ కోసం పనిచేస్తుందని సంస్థ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ ప్రభుత్వ దవాఖానాలో 189వ రోజు ఉచిత అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయులు, భాస్కర్, సుధాకర్, కరుణాకర్ తల్లి తమ్మలి మనమ్మ జ్ఞాపకార్థం అల్పాహారంతో పాటు, బిర్యానీ అరటి పండ్లు, 10 మందికి దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతి రోజూ ఉదయం ప్రభుత్వ దవాఖానలో అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తమ్మలి మనమ్మ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు నిరుపేదలకు వారి వంతుగా సేవ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ, సెక్రటరీ సంజయ్ గుప్తా, లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ శ్రీధర్, పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కోసం వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-జగదేవపూర్

మండల పరిధిలోని తీగుల్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి శుక్రవారం గజ్వేల్ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట నుంచి సికింద్రాబాద్ గజ్వేల్ మీదుగా తిగుల్ మీదిగా భువనగిరి, బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రంలో కోరామన్నారు. దీనికి డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి తొందరగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, తీగుల్ ఎంపీటీసీ మంజుల మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు. వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, నరసారెడ్డి, సత్తిరెడ్డి ఎల్లారెడ్డి, నితీష్ రెడ్డి, మనోజ్, లోకేష్, తదితరులు ఉన్నారు.

ఎస్సీ ఎస్టీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలి

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చేసి దళిత, గిరిజనులపై దాడులను అరికట్టాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. మహాత్మా జ్యోతి బా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా రెవెన్యూ, పోలీసు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం ముఖ్యమంత్రి అధ్యక్షతన హైపవర్ కమిటి వేసి దళిత, గిరిజనులపై జరుగుతున్న దాడులను సమీక్షించి నివారణకు చర్యలు తీసుకొవాలన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటిలు వేసి ప్రతి మూడు నెలకొకసారి సమావేశాలు నిర్వహించాలన్నారు. 41 సీఆర్‌పీ సాకుతో ఎస్సీ ఎస్టీలను కులం పేరుతో దూషిస్తు దాడులకు పాల్పడుతున్న నిందితులకు పోలీసులు అరెస్టు చేయకుండా ప్రత్యేక చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ప్రతినెల చివరన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి కుల వివక్షను రూపుమాపాలని కోరారు. దాడులకు గురవుతున్న బాధితులకు తక్షణ సహాయం, నష్ట పరిహారం, పునరావాసం కల్పించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు న్యాయ అధికారాలు కల్పించాలని కోరారు.కాంగ్రెస్ చేవెళ్ల డిక్లరేషన్ హామి ప్రకారం ఎస్సీ ఎస్టీ కమీషన్‌ను విభజించి ఎస్సీ, ఎస్టీ, కమిషన్‌లను ఏర్పాటు చేయాలన్నారు.

సంక్షేమ, గురుకుల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచాలి

సంక్షేమ, గురుకుల పాఠశాలల విద్యార్థులకు పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలను పెంచాలని, ఎస్.యంహెచ్ కళాశాల విద్యార్థులకు నెల ప్యాకెట్ డబ్బులను రెండు వేలకు పెంచాలని ప్రజావాణిలో డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ వినతిపత్రం సమర్పించారు. గత ఆరు సంవత్సరాలుగా డైట్ చార్జీలు పెంచకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందడం లేదన్నారు. అదేవిధంగా కాస్మొటిక్ చార్జీలు పెంచాలని శంకర్ కోరారు. కళాశాల విద్యార్థులకు నెలవారి చెల్లించే పాకెట్ డబ్బులను నెలకు రూ. 2 వేలకు పెంచాలని కోరారు.

ఏసీపీకి అయోధ్య అక్షింతలు అందజేత



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

అయోధ్య శ్రీరాముని అయోధ్య అక్షింతలను భక్తులు మెతుకు నర్సింలు, కుర్రె మహేందర్ రెడ్డి, వడ్డేపల్లి ప్రసాద్‌లు శుక్రవారం గజ్వేల్ ఏసీపీ ఎం. రమేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షింతలు ఇంటింటికి పంచడం తమ అదృష్టమన్నారు. అయోధ్యలో ఈ నెల 22న శ్రీరామ ప్రతిష్ఠాపన ఉందన్నారు. అందుకోసమే అయోధ్య నుంచి ప్రతి గ్రామానికి అక్షింతలు వెళ్లాలని శ్రీ రామ మందిర్ కమిటీ నిర్ణయం తీసుకుందన్నారు. అందులో భాగంగా ప్రతి గ్రామానికి అక్షింతలను పంపించారన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో ఇంటింటికి అక్షింతల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందన్నారు. గజ్వేల్ ఏసీపీ ఎం. రమేష్‌కు, ఆఫీసులో పనిచేసే సిబ్బందికి అక్షింతలు అందించామన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎం.రమేష్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రి స్వామి, కాటు కళ్యాణ్, కరుణాకర్, మల్లికార్జున్, కొలుపుల స్వామి, పోలీస్ సిబ్బంది సుధాకర్ రాజ్, కరుణాకర్, నాగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రామకోటి సంస్థకు అయోధ్య అక్షింతలు



నవతెలంగాణ-గజ్వేల్

అయోధ్య అక్షంతలను స్థానిక సీతారామ ఉమామహేశ్వర దేవాలయంలో శుక్రవారం పూజలు జరిపి శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకి అయోధ్య ట్రస్టు ప్రతినిధి, సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ రామకోటి లిఖిస్తున్న వేలాది తమ భక్తులకు అందజేస్తామన్నారు. 22 జనవరి 2024 రోజున అయోధ్యలోని శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగతున్న సమయంలో ఇంటిల్లిపాదీ, ఇళ్లు కడుక్కోవడం, దేవాలయానికి చేరుకుని పూజలు చేయాలన్నారు. ఈ అక్షంతలను వ్యక్తిగతంగా నెత్తిన ధరించడం, బీరువాలో పెట్టుకోవడం (లక్ష్మీ స్థానం), పిల్లల పుట్టిన రోజున, పెండ్లిరోజున అక్షింతలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల మధు, పెండ్యాల శ్రీను, అయిల మహేందర్, వేములవాడ కనకాచారి, వెంకట్రామిరెడ్డి, రాజు, ఆలయ అర్చకులు బీటుకూరి శ్రీనివాస్, మఠం శివకుమార్, వెనవెల్లి సతీష్, పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జగదేవపూర్

టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండరు జగదేవపూర్ కాంప్లెక్స్ పాఠశాలలో గురువారం ఆవిష్కరించారు. ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి ఉదయ్ భాస్కర్ రెడ్డి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైదులు, కనకయ్యలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలుగా మంచి విద్యార్థులను తయారు చేయాల్సిన బాధ్యత ఉందని టీపీటీఎఫ్ క్యాలెండరు బాధ్యతలకు నిలబడు అనే మోటోతో ఉండడం హర్షనీయమని అన్నారు. అధ్యక్ష కార్యదర్శులు నేతి శంకర్, సత్తయ్యలు మాట్లాడుతూ ఈ 2024 సంవత్సరాన్ని సమస్యల సాధనా సంవత్సరంగా టీపీటీఎఫ్ బావిస్తుందన్నారు. సీపీయస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి బదిలీలు, ప్రమోషన్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. కోర్టు సమస్యలన్నింటికి పరిష్కార మార్గం ఆలోచించాలని, దీర్ఘ కాలికంగా పెండింగులో వున్న బిల్లులన్నీ మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అదేవిధంగా బదిలీ ఉత్తర్వులు పొంది రిలీవ్ కానీ ఉపాధ్యాయులను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి రిలీవ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అంకం వెంకటేశ్వర్లు, రాములు, జలంధర్ రెడ్డి, బాల నర్సింహా రెడ్డి, మురళి, రాజేష్, మహమూద్, నర్సిములు, చంద్రం, నాగబూషణం, శివకేష్ అశోక్, శోభా రాని, మంజుల, అరుణ,భవాని, అమృతమ్మ అర్పిత, రాజేశ్వరీ, షాకేరా బేగం, బాలమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఏకరూప దుస్తుల వితరణ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని మిని స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ ఆసుపత్రి యాజమాన్యం ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ వైద్యుడు మామిడాల అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పోచయ్య, చెన్నారెడ్డి, రమేశ్, మధు, క్రీడాకారులు హజరయ్యారు.

ఇంటింటికి అయోధ్య అక్షింతలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామంలో అయోధ్య ప్రాణ ప్రతిష్ట పూజిత అక్షింతల ఊరేగింపు మహోత్సవాన్ని సర్పంచ్ అన్నాడి సత్యనారాయణ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మంగళవాయిద్యాలతో అయోధ్య అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొమిరె మల్లేశం, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రూప్ పరీక్షల ఫౌండేషన్ కోర్సుకు ఉచిత శిక్షణ

నవ తెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బీసీ స్టడీ సర్కిల్ ద్వారా గ్రూప్ 1,2,3,4 ఫౌండేషన్ కోర్సు కు ఉచిత శిక్షణ ఫిబ్రవరి 1 నుంచి ఇవ్వడం జరుగుతుందని సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా.పి.కృష్ణ దయా సాగర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులందరూ ఈ నెల 8 నుంచి 20వ తేది వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, కులం, ఆదాయం, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5 లక్షలకు మించకూడదని తెలిపారు. పూర్తి వివరాలకు 08457-224941, 9966673095 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

గుడిలో దొంగతనం చేసిన ఇద్దరు నిందితులు అరెస్ట్




నవతెలంగాణ-రాయపోల్

గుడిలో దొంగతనం చేసి బంగారం నగలు, డబ్బులు దొంగలించిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించామని బేగంపేట ఎస్సై అరుణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపూర్ మండలం ఎల్కల్ గ్రామంలో ఉన్న గోవిందరాజుల గుడిలో అదే గ్రామానికి చెందిన గూట్బొళ్ల ఆంజనేయులు, గూట్బొళ్ల కుమార్ ఇద్దరు నిందితులు కలిసి జల్సాలు చేయడానికి డబ్బులు లేవని ఏదైనా గుడిలో దొంగతనం చేసి అందులో ఉన్న బంగారం, డబ్బులు దొంగలించి జల్సాలు చేద్దామని నిర్ణయించుకున్నారు. గురువారం సాయంత్రం సమయంలో ఎల్కల్ గ్రామంలో ఉన్న గోవిందరాజుల గుడి తాళం పగలగొట్టి అందులో ఉన్న బంగారు నగలు, హుండీలో ఉన్న డబ్బులు దొంగలించారు. ఈ సంఘటనను గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి సాంకేతిక టెక్నాలజీ ద్వారా ఇద్దరి నిందితులను పట్టుకొని వారి నుంచి మూడు తులాల బంగారు పుస్తెలు రికవరీ చేసి అరెస్టు చేసి జ్యూడీషియల్ రిమాండ్ కు పంపించామని బేగంపేట ఎస్ఐ అరుణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

గజ్వేల్ తొలి వైద్యుడు మృతి





నవతెలంగాణ-గజ్వేల్

పట్టణంలో తొలి వైద్యుడుగా గుర్తింపు పొందిన గంగమల్ల వెంకట్ రెడ్డి (90) శుక్రవారం ఉదయం మరణించారు. గజ్వేల్ మండలం శ్రీగిరి పల్లి గ్రామం చెందిన గంగమల్ల వెంకట్ రెడ్డి ఆరు దశాబ్దాల క్రితం గజ్వేల్ పట్టణానికి వచ్చి స్థిరపడ్డారు. రోగానికి అనుగుణంగా వైద్యం అందించి గజ్వేల్ తాలూకా ప్రజల మన్నలను పొందారు. పట్టణంలోనే కాకుండా పాత తాలూకా పరిధిలోని దాదాపు పది మండలాల నుంచి అప్పట్లో వైద్యానికి వెంకట్ రెడ్డి వద్దకు వచ్చి ఆరోగ్యం నయం చేసుకునేవారు. ప్రముఖంగా వెంకట్ రెడ్డి పేరు తొలినారిలోనే పేరుగాంచారు. ఇతర వైద్యులు కొందరు అప్పట్లో ఉన్నప్పటికీ ప్రముఖ వైద్యులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. నాలుగు మాత్రాలిస్తే జ్వరం తక్కువ అవుతుందని అందరూ వెంకటరెడ్డి వద్దకు వచ్చేవారని గుర్తు చేసుకుంటున్నారు. చిన్నలకు పెద్దలకు వైద్యం అందించేందుకు వెంకట్ రెడ్డి ఒక్కరే ఉండేవారని ప్రస్తుతం ఆయన సమకాలీకులు తెలుపుతున్నారు. స్థానిక గ్రామపంచాయతీ ప్రస్తుతం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఆయన వైద్యవృత్తి నిర్వహించారు. ఆయన సతీమణి ఈశ్వరి గతంలోనే మరణించారు. ఆయనకు కొడుకులు రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కూతురు రమాదేవి, ఉమా ఉన్నారు. మృతి చెందిన వెంకట్ రెడ్డికి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అల్లుడు అవుతారు.

వెంకట్ రెడ్డి కుటుంబాన్ని ఓదార్చిన నేతలు

గజ్వేల్ ప్రముఖ వైద్యులు గంగ మల్ల వెంకట్ రెడ్డి శుక్రవారం ఉదయం చనిపో వడంతో ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ మాజీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఉన్నారు.

చికిత్సకు సహాయం అందించడం హర్షణీయం



నవతెలంగాణ-బెజ్జంకి

అభ్యర్థించిన వెంటనే వైద్య చికిత్స కోసం మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహాయం అందజేయడం హర్షణీయమని శుక్రవారం ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామానికి చెందిన రేపోజు స్వరూప వైద్య చికిత్స కోసం రూ.2 లక్షల ఎల్ఓసీ అందజేయడంతో ఎమ్మెల్యే కవ్వంపల్లికు సుధీర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా 'నవ తెలంగాణ'

మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రజా సమస్యలను పరిష్కారం కోసం ప్రభుత్వానికి చూపిస్తూ, ప్రజలకు ప్రభుత్వంకి మధ్య నవ తెలంగాణ వారధిగా నిలిచిందని మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ అన్నారు. శుక్రవారం నవ తెలంగాణ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ప్రజల సమస్యలను ప్రచురిస్తూ ప్రజల పక్షాన నిలిచిందన్నారు. పరిష్కారాలను కూడా ప్రభుత్వానికి చూపిస్తుందని అన్నారు. నవతెలంగాణ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ జిల్లా బాధ్యులు గరిపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-గజ్వేల్

నూతన సంవత్సరం సందర్భంగా టీపీటీఎఫ్ 2024 డైరీని జోన్ కార్యాలయంలో రాష్ట్ర కౌన్సిలర్ రాజులు, జోన్ కన్వీనర్ సుంచు నరేందర్, జోన్ కో కన్వీనర్ విద్య సాగర్‌లు ఆవిష్కరించారు. శుక్రవారం గజ్వేల్‌లోని టీపీటీఎఫ్ కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలని ఆకాంక్షించారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, మొదటి తారీఖున వేతనాలు చెల్లించాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు. బదిలీ అయ్యి రిలీవ్ కాని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేస్తున్న ఎఫ్ ఎల్ ఎన్, ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాల బాధ్యులు తాళ్ల నాగరాజు, యాదయ్య, శేషా చారీ, అక్కారం సత్తయ్య, ఓటరికారి శ్రీనివాస్, దమ్మని మల్లయ్య, ఉపాధ్యాయులు వర ప్రసాద్, కృష్ణ, భాస్కర్, శ్రీనివాస్, మెట్టయ్య, నర్సింగ రావు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణ లైసెన్సుల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ ద్వారా ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ పొందిన వారికి లైసెన్సులను అందించడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ మహారాష్ట్ర స్టేట్ ఇంచార్జ్, ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు తెలిపారు. శుక్రవారం ఉచిత డ్రైవింగ్ శిక్షణ పొందిన వారికి లైసెన్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ రాజ్ కుమార్, సురేందర్ గౌడ్, ఎజాస్ పటేల్, మహంకాళి రవి, ఖాదిర్, వెంకట్, రమేష్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

గోల్డ్ స్టోన్ స్కూల్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ములుగు

మండల పరిధిలోని గోల్డ్ స్టోన్ స్కూల్ క్యాలెండర్‌ను గోల్ స్టోన్ హై స్కూల్ సెక్రెటరీ ప్రదీప్ సింగ్‌తో కలిసి మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవిష్కరించారు. శుక్రవారం గోల్డ్ స్టోన్ హై స్కూల్ సెక్రెటరీ ప్రదీప్ సింగ్ గోల్డ్ స్టోన్ హై స్కూల్ క్యాలండర్ను మాజీ మంత్రి హరీష్ రావు స్వగృహంలో ఆవిష్కరించారు. హరీశ్‌రావు మాట్లాడుతూ గోల్డ్ స్టోన్ స్కూలు మంచి పేరు తీసుకురావాలని ఆయన వారికి సూచించారు. జిల్లాలో టాప్ వన్ స్కూల్‌లో నిలవాలని పిల్లలకు ఎటువంటి కొరత రాకుండా చదువు చెప్పాలని ఆయన సూచించారు. అనంతరం హైస్కూల్లో కరస్పాండెంట్ బలవంతు సింగ్‌తో కలిసి ఉపాధ్యాయులు క్యాలెండర్ ఆవిష్కరించారు. గోల్డ్ స్టోన్ స్కూల్ కరస్పాండెంట్ బలవంత సింగ్ మాట్లాడుతూ మంచి విద్యను అందించడమే మా లక్ష్యం అని ఆయన అన్నారు. మేము డబ్బులు సంపాదించడానికి స్కూలును నడిపించడం లేదని విద్యార్థులను భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని విద్యార్థులు కూడా తమ లక్ష్యాన్ని గురిగా పెట్టుకుని చదవాలన్నారు.

బస్సు డిపోలో వనభోజనాలు



నవతెలంగాణ-సిద్దిపేట

గత రెండు సంవత్సరాలుగా ఆర్టీసీ ఉద్యోగులు శక్తి వంచన లేకుండా కృషి చేశారని డిప్యూటీ రీజినల్ మేనేజర్ టి.జోష్న అన్నారు. సిద్దిపేట డిపోను నష్టాల నుంచి లాభాల బాటలో తీసుకురావడంతో మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశం మేరకు సిద్దిపేట డిపోలో వనభోజన కార్యక్రమం నిర్వహించినట్లు డిప్యూటీ రీజినల్ మేనేజర్ టి.జోష్న, బస్ డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల మానసిక ఉల్లాసం కొరకు డ్యాన్సు, పాటలు, చెంచా గోలి , మ్యూజికల్ చైర్, టెన్నికాట్, షటిల్ కాక్, క్యారం ఆటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ వినూత్న, మెకానికల్ ఇంజనీరు ఎండి అస్లాం, అసిస్టెంట్ మేనేజర్ మహేశ్వరి, సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-తొగుట

5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సల్మా జానీ శుక్రవారం తెలిపారు. ప్రభుత్వ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరంలో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఫిబ్రవరి 11న ఉమ్మడి ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అర్హులైనా ఎస్సి, ఎస్టీ, బీసి, జనరల్ విద్యార్థులు ప్రవేశా పరీక్షకు ఆన్‌లైన్‌లో ఈ నెల 6వ తేదీ సాయంత్రం 5గంటల లోపు దరఖస్తూ చేసుకోవాలని సూచించారు.


పోయిన ఫోన్ టెక్నాలజీతో దొరికింది



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని తునికి ఖల్సా గ్రామ శివారులో ఉన్నటువంటి సీతారామ స్పిన్నింగ్ మిల్‌లో పనిచేసే కార్మికుడు అజిత్ సింగ్ తన ఫోన్ పోగొట్టుకున్నాడు. ఫోన్ పోయినట్లు పోలీసులకు కంప్లైంట్ ఇవ్వడంతో పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీని ఉపయోగించి తగు విధంగా పరిశోధన చేయగా ఫోన్ లభ్యమైంది. ఫోన్‌ను బాదితుడైన అజిత్ సింగ్‌కి అందజేశారు. ఈ సందర్భంగా గౌరారం ఎస్ఐ విజయ భాస్కర్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే సిఈఐ ఆర్ టెక్నాలజీ తో నమోదు చేసుకోవాలన్నారు. ఎవరైనా సెకండ్ హ్యాండ్ ఫోన్ అమ్మినట్టైతే బిల్లు ఉండాలని, బిల్లు లేకపోతే కొనుక్కోవద్దని సూచించారు.

ఒలంపియాడ్ పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

గత నవంబర్ నెలలో జరిగిన ఒలంపియాడ్ పరీక్షలో సిద్దిపేట బ్రాంచ్ -3 శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ మేరకు ఐఎస్ఎస్టిఓ లెవెల్-1 ఒలంపియాడ్ పరీక్షలో పాల్గొన్న 316 మంది విద్యార్థులు లెవెల్-2 కు అర్హత సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, అకాడమిక్ డీన్ రాజేంద్రప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం మధు, అకాడమిక్ కోఆర్డినేటర్ నాయుడు, అకాడమిక్ డీన్ రాజేంద్రప్రసాద్, ఎస్ బ్యాచ్ ఇంచార్జ్ హనుమాన్, బ్యాచ్ ఇంచార్జ్ అశోక్, ఒలంపియాడ్ ఇంచార్జ్ శ్రావణి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు ఒలంపియాడ్ పరీక్ష ప్రాముఖ్యతను తెలియజేసి విద్యార్థులను అభినందించారు.

5వ తరగతి ప్రవేశానికి నేడు చివరి తేది

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థల ఆధ్వర్యంలో 5వ తరగతి ప్రవేశానికి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శుక్రవారం ప్రిన్సిపాల్ కె.వి చలపతి తెలిపారు. అలాగే 2023-24 సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, టీటీడబ్ల్యూఆర్ఎస్, మహాత్మాజ్యోతీరావుపూలే బీసీడబ్ల్యూఆర్ఈఐఎస్, టీఆర్ఈఐఎస్ గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 6వ తేదితో గడువు ముగుస్తుందన్నారు. ప్రవేశపరీక్ష ఫిబ్రవరి 11న నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే అర్హులైన విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కబ్జా చేసిన దేవాదుల కాలువ, మత్తడి స్థలాన్ని కాపాడుతాం

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి
- స్థలాన్ని పరిశీలించిన సీపీఐ(ఎం)బృందం



నవతెలంగాణ-చేర్యాల

కబ్జాకు గురైన దేవాదుల కాలువ, మత్తడి స్థలాన్ని కాపాడుతామని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి స్పష్టం చేశారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని దేవాదుల కాలువ, పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని శుక్రవారం సీపీఐ(ఎం) బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ చేర్యాల పట్టణంలోని దేవాదుల కాలువను కబ్జా చేసి ఎలాంటి అనుమతులు లేకుండా ఇల్లును కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షుడు, చేర్యాల మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నిర్మించారని, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని కబ్జా చేశాడని ఈ ఇరువురూ చేర్యాల ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కబ్జా చేసిన స్థలానికి కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సహకరిస్తున్నారని, దేవాదుల కాలువలో నిర్మించిన ఇల్లును మున్సిపల్ అధికారులు, దేవాదుల కాలువ సంబంధించిన అధికారులు స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ముత్తిరెడ్డి మత్తడి 2540 గజాల స్థలాన్ని కబ్జా చేస్తే దేవాదుల కాలువ స్థలం 12గుంటల స్థలాన్ని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేసారని వీరికి వ్యతిరేకంగా తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అందుకోసం చేర్యాల ప్రాంత ప్రజలు పోరాటానికి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, రాంసాగర్ సర్పంచ్ రవీందర్,జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, బద్దీపడిగ కృష్ణారెడ్డి, దాసరి ప్రశాంత్, నాయకులు రాళ్లబండి నాగరాజు, తేలు ఇస్తారి, పోలోజు శ్రీహరి, ఇప్పకాయల శోభ, మల్లేశం,ప్రభాకర్ సాయిలు, బలస్వామి తదితరులు ఉన్నారు.

బ్లడ్‌క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేయవచ్చు

- బీఎంటీ స్పెషలిస్ట్ డాక్టర్ గణేష్ జైషేత్వార్



నవతెలంగాణ-సిద్దిపేట

బ్లడ్ క్యాన్సర్ లాంటి వ్యాధులను పూర్తిగా నయం చేయవచ్చని హైదరాబాద్ ఐటెక్ సిటీలోని ప్రముఖ యశోద ఆసుపత్రి బీఎంటి స్పెషలిస్ట్ డాక్టర్ గణేష్ జైషేత్వార్ తెలిపారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చెసిన విలేకరుల సమావేశంలో బ్లడ్ క్యాన్సర్‌ను జయించిన బాలకృష్ణతో కలిసి ఆయన మాట్లాడారు. బ్లడ్‌క్యాన్సర్‌లు నయం చేయదగినవని, కాంకరర్స్, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ సక్సెస్ రేట్లు 80-90 శాతం ఉంటాయని తెలిపారు. బ్లడ్ క్యాన్సర్ బారిన పడిన వారిని ప్రస్తుతం ఉన్న ఆధునిక పద్ధతుల ద్వారా నయం చేయవచ్చన్నారు. బ్లడ్ క్యాన్సర్‌ను హెమటోలాజిక్ క్యాన్సర్ అని కూడా పిలుసారన్నారు. ఇది రక్తం, ఎముక మజ్జ లేదా శోషరస వ్యవస్థను ప్రభావితం చేసే ఒక రకమైన క్యాన్సర్ అన్నారు. ఇందులో లుకేమియా, లింఫోమా మల్టిపుల్ మైలోమా వంటి వివిధ రకాల క్యాన్సర్‌లు ఉంటాయని తెలిపారు. ఈ సంవత్సరం ప్రపంచ బ్లడ్ క్యాన్సర్ డే థీమ్ "నేటి నిర్ధారణ... రేపటి ఆశ." అని, బ్లడ్ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం వలన పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. మెజారిటీ బ్లడ్ క్యాన్సర్‌లు ఆధునిక కెమోథెరపీ, ఇమ్యునోథెరపీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ వంటి అత్యంత అధునాతన చికిత్సలతో నయం చేయవచ్చని తెలిపారు. హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్‌లో 2000 పడకలు ఉన్నాయని, అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. గత 10 సంవత్సరాలలో 400 విజయవంతమైన బీఎంటీలను నిర్వహించిందన్నారు. బ్లడ్ క్యాన్సర్‌లు, తీవ్రమైన రక్త రుగ్మతల గురించి అవగాహన పెంచడంలో అందరు పాలు పంచుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తుమ్మలపల్లి మహేష్, నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

'నవతెలంగాణ' వాస్తవాలను వార్తలుగా అందిస్తుంది



నవతెలంగాణ-దౌల్తాబాద్

నిజాలను నిర్భయంగా వాస్తవాలను వార్తలుగా అందించడంలో నవతెలంగాణ దినపత్రిక ఎల్లప్పుడూ ముందుంటుందని అనుదినం ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ న్యాయం వైపు పోరాటం చేస్తుందని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్లో నవ తెలంగాణ దినపత్రిక సీనియర్ జర్నలిస్టు బ్యాగరి శంభో లింగం ఏర్పాటు చేసిన 2024 క్యాలెండర్ ఆవిష్కరణలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిన పత్రికలు మీడియా సంస్థలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటాయని వాస్తవాలను ప్రజలకు అందించడంలో కృషి చేస్తాయన్నారు. పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంలో నవతెలంగాణ దినపత్రిక ఎల్లవేళల కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ఇలాంటి దినపత్రికలు ముందుకు రావాలన్నారు. నిరంతరం ప్రజా సమస్యలను వెలికి తీయడమే కాకుండా ప్రజల పక్షాన నిలబడి ఆ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నవతెలంగాణ కృషి చేస్తుందన్నారు. పేదోడికి అండగా ప్రశ్నించే గొంతుకగ నవతెలంగాణ సామాన్యుడి పక్షాన సామాజిక హక్కుల కోసం పని చేస్తుందన్నారు. నవతెలంగాణ దినపత్రిక రాబోయే రోజులలో మరెన్నో శిఖరాలు అధిరోహించి మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నవతెలంగాణ దినపత్రిక ఎల్లప్పుడు పేద బడుగు బలహీన వర్గాలు ఉద్యోగుల విద్యార్థులు రైతులు అన్ని వర్గాల చట్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చేందుకు నవ తెలంగాణ అనునిత్యం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇలాగే ఇకముందు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్యాగరి రాజు , డాకుల ఆంజనేయుడు నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

అభయహస్తం దరఖాస్తులకు నేడే చివరి తేది

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పిటి సుధాకర్



నవతెలంగాణ-రాయపోల్

ప్రజా పాలన అభయహస్తం 6 గ్యారంటీలు అమలు కోసం నిర్వహించే గ్రామ సభలలో ప్రజలు దరఖాస్తు చేసుకోవడానికి 6వ తేది చివరి రోజు అని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాయపోల్ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీ పథకాలను తూచ తప్పకుండా అమలు చేయాలని ఉద్దేశంతో ప్రజా పాలనను రాష్ట్ర ప్రజలందరికీ అందించాలని నిర్ణయించడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న మహాలక్ష్మి, గృహ జ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, యువ వికాసం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడానికి డిసెంబర్ 28వ తేదీ నుంచి జనవరి 6 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ గ్రామ సభలో ప్రజల నుంచి నేరుగా అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారు. ప్రజలకు పథకాల గురించి పూర్తిగా అవగాహన కల్పించి, దరఖాస్తులు స్వీకరించడం జరుగుతందన్నారు. దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున గ్రామాలలో ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటికే మహిళలకు మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ కింద నిధులు పెంచారన్నారు. వృద్ధులకు, మహిళలకు దరఖాస్తు స్వీకరణ కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లే విధంగా ప్రజా పాలన అమలు చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనను చేపట్టిందని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రజలందరికీ వర్తిస్తాయని ఆ విధంగా ప్రజా పాలన గ్రామ సభలలో దరఖాస్తు చేసు కోమన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ఆరు గ్యారెంటీ పథకాలకు అర్హులైన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా వారికి సంబంధించిన అర్హత పత్రాలు లేనిచో మళ్లీ నాలుగు నెలలు తర్వాత నిర్వహించే గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాల న్నారు. ప్రభుత్వ పథకాల పొందడానికి లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రతి నాలుగు నెలలకు ఒకసారి గ్రామసభలు నిర్వహించడం జరుగుతు ందన్నారు. మొదటి దశ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు శనివారం చివరి తేదీ కాబట్టి ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని ప్రజలందరూ వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులను కంప్యూటర్‌లో నమోదు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ కరీమా అగర్వాల్





నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులన్నింటిని ప్రతీ ఆపరేటర్ జాగ్రత్తగా కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమా అగ్రవాల్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల డేటాఎంట్రీ చేయడంపైన ఎంపిక చేసిన ఆపరేటర్లకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం పేరు మీదుగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ప్రజాపాలన అని, ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ గ్యారెంటీ పథకాలపై స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో గ్రామానికి ఒకరు, ప్రతి మున్సిపల్ వార్డుకు ఒకరు చొప్పున జిల్లాలో మొత్తం 552 మంది ఆపరెటర్లు, 26మంది మాస్టర్ ట్రైనర్స్ పనిచేయనున్నారన్నారు. ప్రజాపాలన కార్యక్రమం ఈనెల 6వ తేదిన ముగుస్తుంది కావున మండలాల్లో ఎంపిడిఒ, తహసీల్దార్లు ఆయా ఆపరేటర్లను గ్రామానికి ఒకరిగా ఎంపికచేసి డేటాఎంట్రీకి కావలసిన కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇంటర్నెట్ కనెక్షన్, ప్రతి సదుపాయం తమకు కల్పిస్తారన్నారు. ఆపరేటర్లకు అందుబాటులో ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీ, మున్సిపల్ వార్డు అధికారులు ఉంటారన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైన మండలాల్లో ఎంపిడిఒ, తహసీల్దార్, మాస్టర్ ట్రైనర్స్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. ఆపరేటర్ చేసె ప్రతిది జిల్లా కలెక్టర్ లాగిన్‌లో ఉంటుందని గమనించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పీడీ జయదేవ్ ఆర్యా, డిపిఒ దేవకి దేవి, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్, డిఎల్పిఒలు, ఎంపిడిఒలు, ఎంపిఒలు పాల్గొన్నారు.

6 గ్యారంటీలను అమలు చేస్తాం



నవతెలంగాణ-చిన్నకోడూరు

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అజ్జు యాదవ్ తెలిపారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తు చేసుకునే వారు సంబంధిత పత్రాలను అధికారులకు సమర్పించాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బాల్ రాజ్, పొన్నాల రాజేష్, కున శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులను నమ్మొద్దు



నవతెలంగాణ-చిన్నకోడూరు

మహిళల రక్షణకు ఎల్లప్పుడు షీటీం అండగా ఉంటుందని చిన్నకోడూరు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అనంతసాగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు చిన్నకోడూరు ఎస్ఐ సుభాష్ గౌడ్, సిద్దిపేట షీటీం బృందం షీటీం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నకోడూర్ ఎస్ఐ సుభాష్ గౌడ్ మాట్లాడుతూ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, నిర్మూలన గురించి వివరించారు. మానవ అక్రమ రవాణా నిర్మూలన, గుడ్ టచ్, బాడ్ టచ్, సైబర్ నేరాల గురించి, అందరు కలిసిమెలిసి ఉండాలని ఒకరికొకరు చదువులో సహాయం చేసుకుంటూ ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకుని దానికి అనుగుణంగా కష్టపడి చదువుకోవాలన్నారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీం నెంబర్ 87126673443 కాల్ చేయాలని సూచించారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడు షీటీం అండగా ఉంటుందని తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని ఈ వయసులో ప్రేమ పెళ్లి అంటూ చెప్పే వారి మాటలు నమ్మొద్దన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చదువుకోవాలని మనిషి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటేనని చదువు ఉంటే ఎక్కడైనా బతుకొచ్చని తెలిపారు. ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. స్కూల్ హెడ్మాస్టర్ జ్యోతి, అధ్యాపకులు, సిద్దిపేట షీ టీం బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్ల మమత, వీణకుమారి, కానిస్టేబుళ్ల ప్రవీణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌చే ఆడ శిశువు దత్తత



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లాలోని పిల్లలు లేని దంపతులు సిద్దిపేటలో గల శిశు గృహ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో శిశు గృహ ఏర్పడిన తర్వాత మొదటి దత్తతగా ఆడ శిశువును నల్గొండ జిల్లాకు చెందిన దంపతులకు జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమా అగ్రవాల్ చేతుల మీదుగా అధికారికంగా దత్తతను అందించారు. అలాగే గజ్వేల్‌కు చెందిన ఒకే కుటుంబంలోని అన్నదమ్ములకు రిలేటివ్ అడాప్షన్ ద్వారా అధికారిక దత్తతను ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పిల్లలు లేని దంపతులు సిద్దిపేటలో గల శిశు గృహ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తద్వారా ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి, శిశు గృహ మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.


పరిసరాలను శుభ్రం చేయించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని బరాయిమామ్, హై స్కూల్, ఈద్గా దగ్గర ఉన్న కబరస్థాన్‌లలో చెత్త, చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, కబరస్థాన్‌లో కొన్ని చోట్ల లైట్లు లేవని, వాటిని కూడా మరమ్మత్తు చేయాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర వైస్ ఛైర్మన్ కలిమోద్దీన్ సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి అర్షద్, ఎన్ఎస్‌యూఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అజ్మత్, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముస్తక్ మున్నా, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు బబ్బు, ఎన్ఎస్‌యూఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అజ్మత్ అలీ, మధు, జూనిద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ఇర్కోడు వంటలు అందరికీ నచ్చేలా రుచికరమైన ఆహార ఉత్పతులను తయారు చేసి గొప్ప మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడు గ్రామంలో పచ్చళ్లను తయారు చేసే ఇర్కోడ్ మహిళా సమాఖ్య ఫుడ్ ప్రోడక్ట్ సంఘం సభ్యుల బృందం హైదరాబాద్ లోని కంట్రీ చికెన్ వారితో ఒప్పందం చేసుకున్న నేపథ్యంలో గ్రామ సమీపంలోని స్లాటర్ హౌజ్‌లో ఆరు రోజులపాటు వారికి కంట్రీ చికెన్ వారు వెజ్, నాన్ వెజ్ ప్రత్యేక వంటకాలపై వారికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ శిక్షణ పొందుతున్న సంఘ సభ్యులను అభినందించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణలో మెలుకువలు పొంది మంచి నాణ్యమైన, రుచికరమైన అన్ని రకాల ఉత్పత్తులు తయారుచేసి ప్రజల మన్ననలను పొంది అధికంగా విక్రయాలను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో జగదేవ్, అడిషనల్ డీఆర్డీవో రవీందర్, ఎంపీడీవో కుమారస్వామి, డీపీఎం కరుణాకర్, వాసుదేవు, సాగర్, ఏపీఎం విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

శిశుమందిర్‌లో గ్రీన్ డే



నవతెలంగాణ-గజ్వేల్

శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల గజ్వేల్‌లో శుక్రవారం గ్రీన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో విద్యార్థులు వివిధ రకాల ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలు తేవడంతో పాటు వాటిని ఒక అంగడిలా పెట్టి క్రయవిక్రయాలు నిర్వహించారు. దీనిద్వారా రైతుల సాధకబాధకాలు తెలుస్తాయని, ఆయా ఆకుపచ్చని వర్ణంలోని పండ్లు, కూరగాయల మాదిరిగా పిల్లలే తయారై రావడంతో వాటి ఆకారం, వాటి పేర్లు వాటి ప్రాధాన్యం విద్యార్థుల మనసుల్లో ముద్రించుకుంటుందని ఈ కార్యక్రమం చేయడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి హరిణాపవన్ చెప్పారు. ఈ గ్రీన్ డే వేడుకలలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్ భర్త తీరుతోనే కౌన్సిలర్‌ల రహస్య సమావేశం



నవతెలంగాణ-సిద్దిపేట

మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త తీరు మూలంగానే కౌన్సిలర్లు రహస్య సమావేశమయ్యారని, బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని త్వరలోనే ప్రవేశపెడతారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ భర్త అత్యంత అవినీతిపరుడు అని ఆరోపించారు. 43 వార్డులకు గాను 20 వార్డుల కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారని, అవిశ్వాస తీర్మానం ప్రవేశం పెట్టిన తర్వాత మిగతావారు కూడా మున్సిపల్ చైర్ పర్సన్ ను గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేస్తారన్నారు. త్వరలోనే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మైనార్టీ అధ్యక్షులు మజార్ మాలిక్, సిద్దిపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రశద్, యుబ్, నరహరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పాలక పదవుల్లో మాదిగలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సర్వస్వం ధారపోసిన మాదిగ జాతి గత పదేళ్లుగా కేసీఆర్ పాలనలో అన్ని రంగాల్లో అణగారిపోయిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు, నరేష్‌లు అన్నారు. గజ్వేల్ హరిత హోటల్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఎన్నో ఆశలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ పాలనలో అన్ని రంగాల పదవుల నియామకాల్లో జనాభా శాతానికి తగినట్టుగా అత్యంత ప్రాతినిధ్యం కల్పించి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో మాదిగల శ్రమను, త్యాగాలను ఉపయోగించుకున్న కేసీఆర్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాదిగలను అన్ని రంగాల్లో అణచివేసి అవమానపరిచారన్నారు. ముఖ్యంగా విద్యారంగ పదవుల నియామకాల్లో మాదిగలకు కేసీఆర్ గుండుసున్నాను మిగిల్చారన్నారు. ఉన్నత విద్యామండలిలో, వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ పదవుల నియామకాల్లో అలాగే ప్రవేశ పరీక్షల సెట్స్ కన్వీనర్లలో, మాదిగలకు ఒక్క అవకాశం కూడా కేసీఆర్ ఇవ్వలేదన్నారు. అందుకే మాదిగలు కేసీఆర్‌ను రాజకీయ శత్రువుగా భావించి ఈ ఎన్నికల్లో ఓడించారన్నారు. ముఖ్యమంత్రిగా మాదిగల పట్ల అహంకారంతో కేసీఆర్ చేసిన ఇలాంటి దారుణమైన తప్పిదాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయొద్దన్నారు. ప్రజాస్వామిక స్ఫూర్తి,సామాజిక న్యాయ దృక్పథంతో పరిపాలన కొనసాగించాలన్నారు. మండల ప్రాదేశిక నుంచి మొదలైన తన రాజకీయ ఎదుగుదలకు మాదిగలే ప్రధాన కారణమని అనేక సందర్భాల్లో మాట్లాడిన రేవంత్ రెడ్డి తన పాలనలో అన్ని రంగాల్లో మాదిగలకు సముచిత స్థానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా ఉన్నత విద్యామండలి చైర్మన్ పదవి మాదిగలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ఉమ్మడి రాష్ట్రం నుంచి మొదలుకొని తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల పాలన వరకు ఉన్నత విద్యా మండలి చైర్మన్ పదవి మాదిగలకు ఇవ్వలేదన్నారు. ఓసిలు, బిసిలు ఎస్సీలలో మాలలు కూడా చైర్మన్‌లు అయ్యారే కానీ మాదిగలకు అవకాశం రాలేదన్నారు. అందుకని ఈ సారి మాదిగలకు అవకాశం ఇవ్వాలన్నారు. జనాభా ప్రాతిపదికన రెండు వైస్ ఛాన్సలర్ పదవులు ఇవ్వలన్నారు. టీఎస్పీఎస్సీలో ప్రాతినిధ్యం అలాగే యూనివర్సిటీ రిజిస్ట్రార్ పదవులు ప్రవేశ పరీక్షల కన్వీనర్లలో ప్రాతినిధ్యం, యూనివర్సిటీ పాలక మండళ్లలో ప్రాతినిధ్యం, ఇతర విద్యారంగ పదవుల నియామకాలో తగిన అవకాశాలు కల్పించి మాదిగలకు న్యాయం చేయాలన్నారు. పరిపాలన దక్షత, విద్యారంగాన్ని ప్రగతి పథంలో నడిపించే మేధస్సు, సాంకేతిక అవగాహన, అపారమైన అనుభవం, సమస్యలను అవలీలగా పరిష్కరించగలిగే సమర్థత కలిగిన వారు మాదిగ సామాజిక వర్గంలో అనేక మంది ఉన్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిశీలించి త్వరితగతిన నిర్ణయాలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు. మాదిగలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వకపోతే ఉద్యమ బాట పట్టాడానికి సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత మైస రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపధ్యక్షుడు బొమ్మని మహేష్, జిల్లా ప్రచార కార్యదర్శి మినుకులా కర్నాకర్, నాయకులు పొట్ట కర్ణకర్, రాజు, ఆదిత్య పాల్గొన్నారు.

యువత క్రీడల్లో ప్రావీణ్యం పొందాలి



నవతెలంగాణ-కొండపాక

యువత వ్యసనాలకు బానిస కాకుండా ఆటలపై దృష్టి సారించి వాటిలో ప్రావీణ్యం పెంపొందించుకోవాలని పీఎసిఎస్ డైరెక్టర్ సురేందర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని వెలికట్ట గ్రామ యువకులకు క్రీడా సామాగ్రి, దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆటల్లో పాల్గొనే క్రీడాకారులకు తనవంతు సహయ సహకారాలు ఉంటాయన్నారు. ఆటల్లో ఉత్సాహం ఉన్నా ప్రోత్సాహం లేక యువత వెనుకబడిపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు పాల్గొన్నారు.

ఉచిత లర్నింగ్ లైసెన్సుల పంపిణీ



నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లి మండలం లకుడారం, మాత్ పల్లి గ్రామాలకు చెందిన 13 మందికి లర్నింగ్ లైసెన్సులను ఎంపీటీసీల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ శుక్రవారం అందజేశారు. యువకులు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్న ఉద్దేశంతో మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డిల సహకారంతో యువతకు ఉచితంగా లైసెన్స్‌ల పంపిణీ కార్యక్రమాన్ని చేపటారన్నారు. అందులో భాగంగా 13 మందికి వచ్చిన లైసెన్స్ పత్రాలను అందజేశారు.

ఎస్‌టీయూటీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ వల్లూరి క్రాంతి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో విద్యారంగ, ఉపాధ్యాయ, విద్యార్థుల సేవ చేయడంలో ఎస్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ సంఘం ముందు వరుసలో ఉండడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధియే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. దీనికిగాను తన వంతు సహకారాన్ని తప్పకుండా అందిస్తానని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న ఉపాధ్యాయులు వారి సేవలను విద్యార్థులకు అందించి వారిని ఉన్నత స్థానంలో నిలిపే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సయ్యిద్ సాబెర్ అలీ మాట్లాడుతూ విలువలకు కట్టుబడి, ఉద్యమమే ఊపిరిగా, ఉపాధ్యాయ సమస్యల పట్ల స్పందిస్తూ. .. వాటి పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేశ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎం.ఏ హఫీజ్ ,రాష్ట్ర కార్యదర్శి జీవన్ రాథోడ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణ కుమార్, నమస్తే ఉపాధ్యాయ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, ఎస్ కే షా అలీ, కయ్యుం, విజయ్ కుమార్, సమి, సమద్, శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, అంజద్ అలి, లక్ష్మయ్య, ప్రకాష్, సిద్ధారెడ్డి, కిషన్ , భారతి ,వాణి, లలితాంబిక ,సుమన్ లత ,లావణ్య ,అనిత, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

గూడ్స్ వాహనం ఢీకొని వ్యక్తి మృతి





నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

గూడ్స్ వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడ్ గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం జరిగింది. సిద్దిపేట రూరల్ ఎస్సై కిరణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన ఫైండ్ల జైపాల్ రెడ్డి (45) కుటుంబంతో కలిసి బ్రతుకుతెరువు కోసం రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్ శివారులోని కోమండ్ల శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఈనెల మూడవ తేదీన తన సొంత గ్రామమైన దామెరకు చిట్టి డబ్బులు కట్టడానికి వెళ్లి తిరిగి శుక్రవారం బైక్‌పై బుస్సాపూర్‌కు వస్తుండగా ఇరుకోడు గ్రామం సమీపంలో తన ఎదురుగా వస్తున్న అశోక్ లేలాండ్ మినీ గౌడ్స్ వాహనం అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి తన బండికి ఢీకొట్టడంతో అతని తలకి గాయమై అక్కడికక్కడే మరణించాడు . మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఎక్స్ ప్రెస్ బస్సును ప్రారంభించిన చైర్మన్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ఆర్టీసీ డిపోకు నూతనంగా వచ్చిన ఎక్స్‌ప్రెస్ బస్సును శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్యలు ప్రారంభించారు. హుస్నాబాద్ ఆర్టీసీ డిపో అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి, డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, సామాజిక సేవకురాలు కర్ణ కంటి మంజులరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అనిత రెడ్డి, చిత్తారి పద్మ, కౌన్సిలర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముల అక్షింతలను శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్పల్లి, పొన్నాల, గాంధీనగర్, బట్టి రామనపల్లి గ్రామాలలో ఇంటింటికి పంపిణి చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు గ్రామాలలో ఉన్న హనుమాన్ ఆలయం నుంచి ర్యాలీ రూపంలో వెళ్లి ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు. భక్తిశ్రద్ధలతో భక్తి పాటలతో సాంస్కృతిక నృత్యాలతో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్ గౌడ్, తన్నీరు రేణుక శ్రీనివాస్, ఎంపీటీసీ స్రవంతి ప్రశాంత్, స్థానిక నాయకులు కృష్ణమూర్తి, సంపత్ యాదవ్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో పట్టపగలు రెండు ఇండ్లలో చోరీ

సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు





నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో గంట వ్యవధిలోనే తాళం వేసి ఉన్న రెండు ఇండ్లలో పట్టపగలు చోరీ చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హుస్నాబాద్ పట్టణంలోని రావుసు కాలనీలోని పెద్ది రవి ఇంట్లో ఐదు తులాల బంగారం, రూ 50 వేల నగదు, రెడ్డి కాలనీలోని కాయిత విశాల్ ఇంట్లో రూ.1.50 వేల నగదు తో పాటు రెండు తులాల ఉంగరాలు ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసులు సీఐ కిరణ్ , ఎస్ఐ మహేష్ క్లూస్ టీమ్ సహాయంతో రెండు ఇండ్లలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇంటి చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను పరిశీలించారు. ఒకే రోజు రెండు ఇండ్లలో చోరీ జరగడంతో పట్టణ ప్రజలు భయ ఆందోళనలకు గురవుతున్నారు. రెండు ఇండ్లలో దొంగతనాలకు పాల్పడిన సంఘటనపై పోలీసులు దొంగలను పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు.



పుస్తె మట్టెల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

గంప వెంకట్రాజం జ్ఞాపకార్థం వారి కుమారులు గంప శ్రీనివాస్, గంప కృష్ణమూర్తిల సహాయంతో నిరుపేద కుటుంబానికి చెందిన ప్రేమలత వివాహం కోసం పుస్తే మట్టెలు అందించినట్లు వాసవి క్లబ్ జోన్ చైర్మెన్ చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చకిలం రవి, యూత్ ప్రెసిడెంట్ అర్వపల్లి హరి కిరణ్, కోశాధికారి ఇల్లందుల నాగేందర్, పిఆర్వో సోమ దుర్గయ, అయిత శంకర్, బుక్క శివ, చొక్కారపు శ్రీధర్, మల్యాల ప్రశాంత్ పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి



నవతెలంగాణ-కొండాపూర్

చదువులో వెనుబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి.. ఉన్నతంగా వారిని తీర్చిదిద్దాలని మండల విద్యాధికారి భీమ్‌సింగ్ అన్నారు. మండల పరిధిలోని తొగర్‌పల్లి గ్రామ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మండల ప్రాథమిక స్థాయి పాఠశాల కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాలకు అనుగుణంగా ఉపాధ్యాయులందరూ బోధిస్తూ,, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎఫ్ఎల్ నోడల్ ఆఫీసర్ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రతినెలా విద్యార్థుల ప్రగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని టీఎల్ఎం వినియోగించాలని సూచించారు. పర్యవేక్షణ అధికారి జిల్లా సెక్టోరియల్ అధికారి అనురాధ కొండాపూర్ మండలంలో ఉపాధ్యాయులందరూ తమశక్తి వంచన లేకుండా కషి చేస్తూ.. మండలాన్ని ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ రావు, సురేష్, స్వప్నతో పాటు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంటర్ ఆధ్వర్యంలో జాలిగామ గ్రామంలో వయోవృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంటర్ ప్రెసిడెంట్ పండరీ, సెక్రెటరీ హరికృష్ణ, అసిస్టెంట్ గవర్నర్ ఎం హరి శంకర్, సభ్యులు వి శ్రీనివాస్, శ్రీధర్ గుప్త, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల వనరుల కేంద్రంలో ఉపాధ్యాయ ఎస్‌టీయు క్యాలెండర్‌ను శుక్రవారం ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి పోచయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు వారాల నరసింహులు, జిల్లా బాధ్యులు గందె పాండు, చిట్టబోయిన సత్యనారాయణ, కర్రి సిద్ధి రాములు, రాములు, శివప్రసాద్, సత్యనారాయణ, చేగుంట మండల అధ్యక్షులు గర్దాస్ మనోహర్, ప్రధాన కార్యదర్శి పెంట గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లిలో నేడు ప్రజాపాలన

నవతెలంగాణ-మునిపల్లి

మండల కేంద్రమైన మునిపల్లిలో నేడు(శనివారం) నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, స్థానిక ఎంపీటీసీ విజయ సుధాకర్ రెడ్డి, నరేందర్ గౌడ్‌లు కోరారు. శుక్రవారం రోజునే ప్రజలకు దరఖాస్తు ఫారాలను అందించినట్టు తెలిపారు. నేటి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు.

బైరీ నరేష్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



నవతెలంగాణ-రాయపోల్

భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం వ్యవస్థాపకులు, డా. బైరి నరేష్, అంబేద్కర్ వాదులపై బీజేపీ మతతత్వవాదుల దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని బీసీ ఏ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు అన్నారు. జనవరి ఒకటిన ములుగు జిల్లా, ఏటూరు నాగారం గ్రామంలో స్థానిక అంబేద్కరిస్టులు మూఢనమ్మకాల నిర్మూలన సంఘం వారు నిర్వహించన "విజయ్ దివాస్" కార్యక్రమాన్ని స్థానిక మతవాదులు బీజేపీ నాయకులు అయ్యప్ప స్వామి మాలలో ఉన్న అమాయక భక్తులను రెచ్చగొట్టి సభను జరగకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికం అన్నారు. అయ్యప్ప స్వామి మాలలో ఉన్నవారు నిర్వాహకులను బూతులు తిడుతూ కుర్చీలను చిందర వందర చేయడం దౌర్జన్యం అవుతుంది. "మద్యం, మత్తు పదార్థాలు, మూఢనమ్మకాలు వీడుదాం - శాస్త్రీయంగా జీవిద్దాం" అనే మంచి ఉద్దేశంతో అంతర్గతంగా, ప్రజాస్వామ్య యుతంగా శాంతియుతంగా జరుగుతున్న ఆ కార్యక్రమాన్ని కేవలం రాజకీయ దురుద్దేశంతో అడ్డుకోవడం సరైంది కాదన్నారు. 2022లో బైరి నరేష్ చేసిన వ్యాఖ్యలకు ఇప్పుడు 2024లో క్షమాపణ చెప్పాలని కోరడం సరైనది కాదు. గతంలోనే ఈ విషయముపై తగిన వివరణ బైరి నరేష్ ఇచ్చారన్నారు. ఆ కార్యక్రమంలో భీమా కోరేగాం అమరవీరుల గురించి మాట్లాడవద్దని హుకుం జారీ చేయడం చాలా దుర్మార్గమన్నారు. అక్కడ ఎటువంటి గొడవ జరగకూడదని అందరి మనోభావాలు గౌరవించి, బాధపడిన వారికి డా.బైరి నరేష్ మరోమారు క్షమాపణ చెప్పి శాంతియుతంగా వెళ్లిపోతుండగా డా.బైరి నరేష్ వాహనం పై దాడి చేయటం సిగ్గుచేటన్నారు. రాళ్లు, కర్రలతో దాడి చేయాలని ప్రయత్నిస్తుండగా ప్రాణాలతో బైరి నరేష్ కుటుంబం బయటపడిందని, బైరి నరష్ గాంధ్ల సుజాతల దంపతులు మూఢనమ్మకాల నిర్మూలన సంఘాన్ని స్థాపించి సమాజంలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించడానికి నిస్వార్థంగా పనిచే స్తున్నా రన్నారు. ఎవరికి ఏ హాని తలపెట్టని ఆ కుటు ంబాన్ని భయభ్రాంతులకు గురిచేసి చం ాడానికి ప్రయతి ్నంచిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకో వాలన్నారు. అయ్య ప్ప స్వాములను బైరి నరేష్ కారుతో ఢీకొట్టడనడం అసత్య ప్రచారమని, నరేష్ కారు పై అయ్యప్ప మాలదారులు కర్రలు రాళ్లు పట్టుకొని వెంట ాడడం నిజంగా రౌడీల రాజ్యంగా భావిం చవచ్చు ్నారు. ఆ ఒత్తిడిలో డ్రైవ్ చేస్తూ వెళు తున్న కారు గుంతలు గుంతలు గా ఉన్న రోడ్డు వద్ద అదుపుతప్పి చెట్టును ఢీకొన్నది. సకాలంలో ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అయి ప్రాణాలతో బయటపడ్డ బైరి నరేష్ పారిపోయారని అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. బైరి నరేష్ పై వ్యక్తిగతంగా ఉన్న కక్షను ఆసరాగా చేసుకుని మీడియా ఛానళ్ల వారు తమ టిఆర్పి రేటు కోసం అంబేద్కర్ సమావేశాన్ని తప్పుడు ప్రచారం చేయడం నిజంగా దారుణమన్నారు. నాస్తిక హేతువాద మానవ వాదులపై ప్రజాస్వామిక వాదులపై మేధావులు విద్యావంతులపై మనోభావాల పేరుతో మత ఉన్మాదులను ఉసిగొలిపేవారిని గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బైరి నరేష్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

నిరుపేద వివాహానికి బియ్యం పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన గొడుగు యాదమ్మ- సత్తయ్యల కూతురు ప్రేమలత వివాహానికి సర్పంచ్ చౌడుచెర్ల మమత జయపాల్ రెడ్డి తన అనుచరుల ద్వారా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబ పరిస్థితిపై స్పందించిన సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గౌరబోయిన స్వామి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కనకయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు, వస్తాదుల యాదయ్య,చింతల రాజు తదితరులు పాల్గొన్నారు.